

## బాస్.. ఈ స్థలం పై
# కన్నేశారు..!

- లక్షలు విలువ చేసే స్థలంపై కన్నేసిన కబ్జాదారులు
- నకిలీ పట్టాలు నకిలీ స్టాంపులతో పదరాని పాట్లు
- దర్జాగా ప్రభుత్వ స్థలాలను మింగేశారు
- ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం
- పాత్రధారులు ఎవరు సూత్రధారులు ఎవరు తేలాల్సి ఉన్నది
- ప్లాట్లుగా మార్చేసి సొమ్ము చేసుకున్న కబ్జాదారులు.
- 146/ ఎ. రైల్వే బి క్లాస్ స్థలమని తెలిసినా ఆగని దోపిడీదారులు

**పెన్ పవర్, కంభం అక్టోబర్ 17**



బాస్ ఇక్కడ భూ కబ్జాల్లో మనమే టాప్ .. ఎవరో మన స్థలమును కొనేసి ప్లాట్లుగా మార్చేశారు. బాస్ కాసుల వర్షం కురిసింది .బాస్ ఏం చేద్దాం. చర్యలు తీసుకుందామా అంతటివా రు ఉన్నారా.? అవినీతికి అలవాటు పడిన అధికారులు ఎంతటి వారికైనా గోప్యంగా ప్రభుత్వ స్థలాలు పొలాలు కట్టబెడతారు .ఇంకేముంది పైసలు ఇస్తే ఎంతటి పని అయినా దర్జాగా చేసి పెడతారు. పథకం ప్రకారం మే ప్రభుత్వ స్థలాలను మింగేస్తున్నారు . అధికారులకు ఆశ చూపి కొంతమంది దర్జాగా విలువ గల స్థలాలను నొక్కేస్తున్నారు . కంభం మండలం, కందులాపురం సర్వేనెంబర్ 146/ ఏ. ఇలాకాలో అసైన్డ్ స్థలాలు రైల్వే బి క్లాస్ అన్యాక్రాంతం కావడం జరిగింది. కొందరు వ్యక్తులు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి స్థలం ఈ జాగా మాదే ఖాళీ చేయాలని అక్కడ ఉన్నవారికి హుకుం జారీ చేశారు. గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొని ప్లాట్లగా మార్చేశారు. బయటపడినవి కొన్ని అయితే బయట పడనవి ఎన్నో ఉన్నాయి .డబ్బు ఎంత పనైనా చేస్తుందని ఇందుకు ఇదే నిదర్శనం . నకిలీ పట్టాలు రిజిస్ట్రేషన్లు సృష్టించడంలో దళారులకు వెన్నతో పెట్టిన విద్య. గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులు ఎంతకైనా తెగిస్తారన్నది ఆలస్యంగా వెలుగు చూడటంతో పలువురు ఆశ్చర్య పోతున్నారు. ఆ వ్యక్తులు ఎవరు, పట్టాలు ఎలా పొందారు ప్లాట్ల కోసమే అమ్మేరా ఇచ్చిన వారు ఎవరు అని తేలాల్సి ఉన్నది.ఒక భూములే కాదు స్థలాలపై కూడా ఎన్నో ఆంక్షలు ఉన్నాయి. వీటన్నిటిని పక్కనపెట్టి అవినీతిని ప్రోత్సహించి పనిచేసిన అధికారి ఎవరు, అప్పట్లో పనిచేసిన రెవిన్యూ అధికారులు ఎవరు , వీఆర్వో ఎవరు ,అప్పటినుండి సమగ్ర విచారణ జరుపితే వాస్తవాలు ఎంతటివైనా బయటపడతాయని భావిస్తున్నారు 146 /ఏ .సర్వే నెంబర్ పై విచారణ జరిపి అక్రమంగా పొందిన పట్టాలను రద్దు చేయాలని ఈ ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై తహశీల్దార్ దృష్టికి కొందరు తీసుకుపోయారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు | పల్నాడు | తిరుపతి
బాపట్ల | ప్రకాశం | నెల్లూరు

# మైనింగ్ మాఫియాపై చర్యలేవి





- గ్రానైట్ అక్రమ రవాణాకు అడ్డు కట్టేది
- గ్రానైట్ అక్రమ రవాణా దందా
- దొంగ చాటుగా గ్రానైట్ రవాణా
- రోజుకి 300 వాహనాల ద్వార
- 3200 క్యూబిక్ మీటర్ల గెలాక్సీ గ్రానైట్
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- చోద్యం చూస్తున్న జిల్లా మైనింగ్ శాఖ

**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 17**

ప్రకాశం జిల్లాలో గ్రానైట్ అక్రమ రవాణా యదేచ్ఛగా సాగుతుంది.కొందరు అక్రమార్కులు రాత్రి వేళల్లో గ్రానైట్ స్లాబులను ఆదాయ వనరుగా మార్చుకొని దందా సాగిస్తున్నారు.కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్న జిల్లా మైనింగ్ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.గ్రానైట్ అక్రమార్కులకు అడ్డుకట్ట వేయటంలో జిల్లా మైనింగ్ యంత్రాంగం వెనకబడింది. గత ఐదేళ్లలో అడ్డు అదుపు లేకుండా గ్రానైట్ అక్రమ రవాణాను చీకటి వ్యాపారులు జిల్లాలు,రాష్ట్రాలను దాటించి ప్రభుత్వానికి రావలసిన కోట్ల రూపాయల ఆదాయాన్ని చీకటి వ్యాపారులు తమ జేబులు నింపుకున్నారు.ఇంత జరుగుతున్నా మైనింగ్ మాఫియా పై చర్యలు ఏవి అంటూ జిల్లా ప్రజల ముక్కున వేలేసుకుంటున్నారు.ప్రకాశం జిల్లాలో గ్రానైట్ అక్రమ రవాణాపై ప్రభుత్వం గత 5 సంవత్సరాలలో గ్రానైట్ అక్రమ రవాణా ద్వారా.వందల కోట్లు జేబుల్లో వేసుకున్న గత అధికార పార్టీ నాయకులు, అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు అది అదురుగా ఇప్పుడు రాత్రి వేళల్లో అక్రమ రవాణా దారులు రెచ్చిపోతున్నారు.గ్రానైట్ అక్రమ రవాణా ద్వారా వందల కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన,మైనింగ్ మాఫియా ఇష్టరాజ్యాంగ గ్రానైట్ స్లాబ్ లను తరలిస్తుంటే చూసి చూడనట్టుగా మైనింగ్ శాఖ అధికారులు ఉన్నారన్నది వాస్తవమని అనుకోక తప్పదు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ ను 45 గ్రానైట్ క్వారీల ద్వారా అధికారికంగా రోజుకి 300 వాహనాల ద్వార .3200 క్యూబిక్ మీటర్ల గెలాక్సీ గ్రానైట్ రాయి అక్రమంగా తరలిస్తున్నారు.అనధికారికంగా మరో 3000 క్యూబిక్ మీటర్ల గ్రానైట్ రాయి అక్రమంగా తరలిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని జిల్లా ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం మారిన మైనింగ్ మాఫియా తీరు మారలేదు.గ్రానైట్ అక్రమ రవాణాను నియంత్రణ చేసేలా ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సారించాలని,ఎలాంటి అనుమతులు లేకుండా అత్యంత ఖరీదైన చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ ని,కొండలను పిండి చేసి క్వారింగ్ చేస్తున్న మైనింగ్ మాఫియా ఆగడాలకు చెక్ పెట్టాలి.అక్రమార్జనకు అలవాటు పడి మైనింగ్ మాఫియాకి సహకరిస్తున్న మైనింగ్,వాణిజ్య, ట్రాన్స్పోర్ట్, రెవిన్యూ, పోలీస్ యంత్రాంగ.శాకలు విజిలెన్స్ అధికారులచేత విచారణ జరిపించి మైనింగ్ మాఫియాకు ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలని,మైనింగ్ మాఫియాకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోని ప్రభుత్వ ఆదాయం పెంచాలని ప్రజలుడిమాండ్ చేశారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

## రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి -రిమ్స్ ను పరిశీలించిన మంత్రి డోల







**ఒంగోలుపెన్ పవర్ అక్టోబర్ 17**

ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధన్యతను ఇస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.గురువారం మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, నగర మేయర్ గంగాడ సుజాత, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ లతో కలసి ఒంగోలు లోని రిమ్స్ ను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి వార్డులను,అత్యవసర సేవా విభాగం ఫిజియోథెరిపి యూనిట్, బ్లడ్ కలెక్షన్ యూనిట్,ఎన్టిఆర్ వైద్య సేవల కౌంటర్ ,కాన్పుల వార్డు ,పిల్లల వార్డులు తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై రిమ్స్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి నిర్వహణపై వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రి, వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు.ఈ సంధర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులతో కలసి రిమ్స్ ను విజిట్ చేయడం జరిగిందని, సిబ్బందిలో కొంత అలసత్వం, పారిశుద్ధ్యంలో కొంత మేర లోపాలతో పాటు వీధుల నిర్వహణలో సిబ్బంది మధ్య సమన్వయ లోపం కూడా గుర్తించడం జరిగిందన్నారు. ఈ లోపాలను సరిదిద్దుకొనుటకు కొన్ని సూచనలు కూడా చేయడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లాలో ప్రధానమైన ఈ ఆసుపత్రి కి దూర ప్రాంతాల నుండి కూడా ప్రజలు వచ్చి వైద్య సేవలు పొందుతున్నారన్నారు. వైద్య సేవలు కూడా కొంత సంతృప్తిగా వున్నాయన్నారు. వార్డుల్లో వున్న లోపాలను పైస్థాయి అధికారులకు తెలియచేయడంలో సమన్వయ లోపం వుందన్నారు. రిమ్స్ లో రోగులకు అవసరమైన రేర్ గ్రూపు లకు ప్రవేట్ బ్లడ్ బ్యాంక్ ల నుండి సేకరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్నీ చర్యలు తీసుకునేలా ఆసుపత్రి సూపరింటెండెంట్ కు, వైద్యులకు అవసరమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు లోపాలను సరిదిద్దుకుంటూ మెరుగైన వైద్య సేవలు అందించేలా అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, రిమ్స్ లో ఓ పి లు పెరిగేలా, మెరుగైన వైద్య సేవలు ఆందించేలా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుతుందన్నారు.గైనిక్ వార్డులను, కొన్ని విభాగాలను పరిశీలించడం జరిగిందన్నారు.వైద్య సేవలు అందించడంలో సంతృప్తి గా వున్నప్పటికినీ,శానిటేషన్ సెక్యూరిటీ విషయాలో కొన్ని పిర్యాదులు రావడం జరిగిందని, వీటిని సరి చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత సుపరింటెండెంట్ కు ఆదేశాలు జారీ చేశారు. రిమ్స్ లో చికిత్స పొందుతున్న రోగులకు అవసరమైన బ్లడ్ ను ప్రవేట్ బ్లడ్ బ్యాంకు లనుండి పొందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. మంత్రి వెంట ఆసుపత్రి సుపరింటెండెంట్ డా దుర్గాదేవి, డిప్యూటీ సూపరింటెండెంట్స్, ఆసుపత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా పరిషత్ హై స్కూల్, ఎస్సి బాలికల హాస్టల్ మధ్య
# రోడ్ దుస్థితి

## కమీషనర్ ఒక్కసారి పరిశీలించండి

**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 17**

గిద్దలూరు పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ,ఎస్సి బాలిక హాస్టల్ మధ్య గల రోడ్డు ఏపాటి వర్షం వచ్చిన బురదతో చిద్రం అయి ప్రజలు అడుగు తీసి అడుగుపెట్ట లేని దుస్థితిలో ఉంది పేరు కె ఇది సిమెంట్ రోడ్డు కానీ ప్రజలు తిరగలేని పరిస్థితి. గిద్దలూరు పట్టణంలో గత నాలుగు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి వర్షాల వల్ల మురుగునీరు మొత్తం రోడ్లపైకి చేరింది మురుగునీరు బురద రోడ్డుపై అలానే పేరుకుపోయింది.. దీనివలన ఆ ప్రాంత ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు రోడ్డు కు ఒకవైపు సైడ్ కాలువ ఉనప్పటికి కాలువ ఎత్తుగా ఉండటం రోడ్డుకు ఇరువైపులా పెద్దఎత్తున మట్టి పేరుకు పోయిమురికి నీరంతా రోడ్డుపై నే నిలిచి పోతుంది ఇదిలా ఉండగా ఆప్రాంత ప్రజలు చెత్తాచెదారం అక్కడే వేయటం నగరపంచాయతీ పారిశుధ్యం కార్మికులు కూడా పట్టణం లోని చెత్తను తిచ్చి ఇక్కడే ఉంచటం తో ఇన్ని ఇబ్బందులు ఎదురౌతున్నాయని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. రోడ్డు మురికిగా ఉండటం వలన దోమల ఉత్పత్తి అలవాలంగా మారి రోగాల భారినపడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు హాస్టల్ మరోవైపు పాఠశాల ఉండటంతో విద్యార్థిని, విద్యార్థులు మురికి దూర్వాసనలకు తట్టుకోలేక పోతున్నారు ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి బురదని తొలగించి ఆ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా రోడ్డు కంటే ఎత్తుగా పేరుకు పోయిన మట్టిని తొలగించి, పారిశుధ్య పనులు చేయవలసిందిగా ప్రజలు కోరుచున్నారు.

# మిరప తోటల్లో నీరు నిలవ లేకుండా రైతులు చూసుకోవాలి

### ఉద్యానవన శాఖ అధికారిణి శ్వేత

**బేస్తవారిపేట,పెన్ పవర్ అక్టోబర్ 17:**





గత మూడు రోజులుగా తుపాను కారణంగాఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీరు నిల్వ ఉన్న మిరప తోటలను బెస్తవారిపేట ఉద్యానవన శాఖ అధికారిని డి శ్వేత గురువారం పరిశీలించారు. పూసలపాడు మరియు చేట్టి చర్ల లోని మిరప పొలాలను ఉద్యాన శాఖ అధికారి డి శ్వేత సందర్శించారు. మిరప పంటలో అధిక వర్షాలకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు.ఉరకెత్తిన పొలాల్లో మొక్కలు వెంటనే తేరుకోవడానికి లీటర్ నీటికి 10 గ్రాముల యూరియా మరియు 10 గ్రాముల పంచదార కలిపిన ద్రావణాన్ని వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. వడబడిన మొక్కలు తలలు వాల్సినట్లయితే లీటర్ నీటికి ఐదు గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ కల్పిన ద్రావణాన్ని పిచికారి చేయాలి. కాపుతో ఉండి వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదల చుట్టూ మట్టిని ఎగదోయాలని రైతు తెలిపారు పై పాటుగా ఎకరానికి అదనంగా 30 కిలోల యూరియా,15 కిలోల పొటాష్, 25 కిలోల వ్యాపిండి వేయాలని తెలిపారు. వేరుకుళ్లు కనిపించినట్లయితే కాపర్ ఆక్సి క్లోరైడ్ మరియు ఒక గ్రామం మందును కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలని తెలిపారు. పంటను బ్యాక్టీరియా ఆకుమచ్చ, వంటి తెగులు ఆశించే అవకాశం ఉంది కాబట్టి ముందు జాగ్రత్త చర్యగా 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ మరియు1 గ్రాము స్ట్రెప్టోసైక్లిన్ మందులను కలిపిన ద్రావణాన్ని పిచికారి చేసి వ్యాధి వ్యాప్తిని అరికట్టాలి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన పంట నష్టపోకుండా వర్షం తగ్గిన వెంటనే పంట పొలం నందు నీరు తీసివేసి 20 గ్రాముల యూరియా లీటర్ నీటికీ కలిపి పిచికారి చేయాలి. 25-30 కేజీల యూరియా 10 కేజీల పొటాష్ ఎరువును ఎకరం పొలం నందు మొదలు దగ్గర వేయటం వలన మిరప మొక్కలు ఉరకెత్తి నష్టపోకుండా కాపాడుకోవచ్చును అని రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి వై వి శేషగిరి, గ్రామవ్యవసాయ సహాయకులు నవీన్, రసూల్ మరియు పూసలపాడు, చిట్టిచెర్ల గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 17**

గిద్దలూరులోని శాఖా గ్రంథాలయం లో గురువారం నాడు వాల్మీకి జయంతి కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు ఎన్ ఎం .ప్రసన్నకుమారి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళిఅర్పించారు. గ్రంథపాలకురాలు మాట్లాడుతూ వాల్మీకి జీవిత చరిత్ర వివరిస్తూ వాల్మీకి అసలు పేరు రత్నాకరుడని. ఆయన ప్రారంభంలో దొంగగా జీవనాన్ని కొనసాగించేవాడని తద్వారా. కుటుంబాన్ని పోషించేందుకు రత్నాకరుడు అడవుల్లో దారుల్లో ప్రయాణికులను దోపిడీ చేసేవాడన్నారు. ఒక రోజు నారద మహర్షి ఆయనకు ఎదురయ్యారు. నారదుడు రత్నాకరుడితో సంభాషించి, అతని దోపిడీకి కుటుంబం ఎందుకు ఒప్పుకుంటుందో తెలుసుకోవాలసేలవిచ్చారు రత్నాకరుడు తన కుటుంబాన్ని ప్రశ్నించగా, వారు రత్నాకరుడి పాపాలకు బాధ్యత వహించబోమని చెప్పారు. ఈ నిజం తెలుసుకున్న రత్నాకరుడు బాధపడి మార్పు చేసుకునేందుకు ప్రయత్నించాడు. నారదుడి సలహా ప్రకారం, రత్నాకరుడు ధ్యానంలో "రామ" అనే మంత్రాన్ని జపించడం ప్రారంభించాడు. దీని ప్రభావంతో చాలా కాలం తపస్సు చేసిన రత్నాకరుడు వాల్మీకం (తెట్టటి పురుగులు) కప్పినట్లు మారిపోయాడు, అందుకే ఆయన వాల్మీకి అనే పేరు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు డీఎస్సీలో ఉచిత శిక్షణ

### బేస్తవారిపేట ఏఎస్ డబ్ల్యూ రాజేశ్వరమ్మ



**బేస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 17**

డిఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ ఈనెల 21 వరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని బేస్తవారిపేట అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారిని ఈ రాజేశ్వరమ్మ తెలిపారు. కావున బేస్తవారిపేట సోషల్ వెల్ఫేర్ కార్యాలయ పరిధిలోని అర్హులైన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు చేసుకోవాలి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సాంఘిక సంక్షేమ శాఖ, అమరావతి వారి ఉత్తర్వుల మేరకు, రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులముల మరియు షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు డీఎస్సీ పరీక్ష కొరకు ఉచిత బోధన, ఉచిత భోజన మరియు వసతి సౌకర్యములతో మూడు నెలల పాటు అభ్యర్థులు శిక్షణ పొందుటకు http://jnanabhumi.ap.gov.in ఆన్లైన్ వెబ్ సైట్ ద్వారా అభ్యర్థులు దరఖాస్తు నమోదు చేసుకొనుటకు తేది: 11.10.2024 నుండి తేది: 21.10.2024 వరకు అవకాశం కల్పించడమైనది. అభ్యర్థులు ఈ విద్యార్హతలు కలిగినవారు అర్హులు.ఎస్.జి.టి.లకు ఇంటర్మీడియట్ తో పాటు డైట్ సెట్ మరియు టెట్, స్కూల్ అసిస్టెంట్స్ కు డిగ్రీ మరియు బి.ఈడి మరియు టెట్ కలిగి ఉండవలెను.అభ్యర్థుల వార్షికాదాయం రూ.2,50,000/-ల లోపు కలిగిన విద్యార్థులు అందరూ అర్హులు. కావున ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయమును సద్వినియోగంచేసుకొని, మీ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకొనుటకు ప్రభుత్వం కల్పించిన అవకాశమును ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు సద్వినియోగము చేసుకొనవలసినదిగా రాజేశ్వరమ్మ కోరారు.

## విశ్వ కర్మ కౌసల్య యోజన లబ్ధిదారుల సమావేశం -బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 17**

కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన విశ్వకర్మ కౌసల్య యోజన పథకం లబ్ధి దారుల సమావేశం గిద్దలూరు అసెంబ్లీ పరిది లోని దిగువ మెట్ట లో ప్రారంభము అయిన ట్రైనింగ్ సెంటర్ లో వారంపాటు శిక్షణ తీసుకుని కుల వృత్తిలో నైపుణ్యం తీసుకొన్న వారు ప్రభుత్వ ఆర్థిక సహకారం తో కుటుంబ ఆర్థిక అభివృద్ధికి వినియోగించుకోవాలని బిజెపి నాయకులు కోరారు. ఈ కార్య క్రమం లో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,జిల్లా ఒ బి సి మోర్చ ప్రధాన కార్యదర్శి బాదుల్ల, ఒ బి సీ మోర్చ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు నరసింహులు,యువ నాయకులు కె కృష్ణ,అసెంబ్లీ ఎస్ సీ మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

# కొనసాగుతున్న బడ్డి బంకుల తొలగింపు

### తహాశీల్దార్ కార్యాలయం వద్ద నోటీస్ ఇచ్చిన మరో బాంక్‌ను కూడా తొలగిచాలి!!

### తహాశీల్దార్ కార్యాలయంలోకి వెళ్ళేటప్పుడు ఎడమ వైపు బంకుకు నోటీస్ ఇచ్చారు కానీ??

### తహసిల్దార్ కార్యాలయం ఇరువైపులా ఖాళీ చేయాలి



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 17**

గిద్దలూరు పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయం ప్రహరీ గోడను ఆనుకొని డ్రైనేజీ పై ఉన్న బంకులు 'రిజిస్టర్ ఆఫీస్ బయట ఉన్న మరి బంకుల ను నగరపంచాయతీ అధికారులు తొలగిస్తున్నారు. గిద్దలూరు పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నుండి కుమ్మరాం కట్ట రోడ్డు వరకు ఇరువైపులా చేతి పని చేసుకునేవారు బంకులను పెట్టుకొని వారి జీవనం సాగిస్తున్నారు..! కొంతమంది రోడ్లపై స్థలాలుఆక్రమించుకొని వాటికి వేలకు వేలు బాడుగలకు ఇచ్చి దర్జాగా వాళ్ళజీవనంగడుపుతున్నారు. రోడ్డు మార్జిన్ స్థలాలు వారి స్వంత స్థలాలుగా రుబాబు చేస్తూ బాడుగలకు ఇచ్చుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు . కొందారు పెద్ద విస్తీర్ణం లో ఆక్రమించుకొని బాడుగలకు ఇవ్వడం ఏమిటని పలువురు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. తహాశీల్దార్ కార్యాలయం ఇరు వైపులా పెద్ద విస్తీర్ణంలో ప్రహరీ గేటు వరకు ఆకమించి ఏ జిల్లా అధికారి వచ్చినా, కార్యాలయం లోనికి కారు వెళ్లే వీలు లేకుండా చేశారు , ఈ బంకుల వద్ద పెద్ద సంఖ్యలో ప్రజలు చేటం ,కారు హారన్ కొట్టినా వారు తొలగక పోవటం తో కారు లోనికి వెళ్లాలన్నా ,బయటికి రావాలన్నారు ఇబ్బందులు పడుతున్నారు , తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఒక వైపే బంకుల తొలగించారు రెండవ వైపు కుడా బడ్డి బంకులను తొలగించి పార్కింగ్ ప్లేస్ గా ఉంచాలని లేదా నంద్యాల,పోరుమామిల్ల ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు వేచి ఉండేందుకు బస్ షెల్టర్ ను దాతల సహకారంతో నిర్మించాలని నెటిజన్లు,ప్రజలు కోరుతున్నారు.

ఇది ఇలా ఉండగా తహాశీల్దార్ కార్యాలయం సమీపంలో రెండు వైపులా నోటీసులు ఇచ్చే ఒకే వైపు బంకుల తొలగించడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి అధికారులు స్పందించి ఎడం వైపుకూడాకొంతమేర తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. రిజిస్టర్ ఆఫీస్ బయట బైక్ పార్కింగ్ , కార్ పార్కింగ్ లేకపోవడం వలన రోడ్లపైకి వాహనాలు నిలుపుతున్నారని రిజిస్టర్ ఆఫీస్ బయట ఉన్న ట్రాన్స్ఫారం దగ్గర నుండి పాతబడ్డ నాలుగు బంకులను తొలగించి అక్కడి ఉన్న గోడను తొలగించి లోపల పార్కింగ్ పెట్టించాలని అధికారులు అక్కడ ఉన్న కొన్ని బంకులను తొలగిస్తున్నామని చెబుతున్నారు. రాచర్ల గేట్ సెంటర్ దగ్గర నుంచి రాచర్ల రోడ్డు సచివాలయం వరకు కొంతమంది ఇష్టారాజ్యంగా మున్సిపల్ డ్రైనేజీ స్థలాలు ఆక్రమించుకొని రోడ్లపై నిర్మాణాలు నిర్మించారు వాటి వలన ఇష్టారాజ్యంగా బస్సులను వాహనాలు రోడ్లపై నిలపడం వలన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది వర్షపు నీరు కూడా రోడ్లపై చేరుతుంది వీటిపై కూడా అధికారులు దృష్టి సారిస్తారా ??లేదా?? వ్యవసాయ శాఖ కార్యాలయం నుంచి బ్యాంక్ ఆఫ్ ఇండియా వరకు ఇష్టారాజ్యంగా రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు.. షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించేటప్పుడు వాటికి పార్కింగ్ స్థలాలు అనుమతులు తీసుకోవాలా?? లేదా?? ఈ విధంగా ఇష్టారాజ్యంగా రోడ్లపై వాహనాలు నిలవడం వలన ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై కూడా అధికారులు దృష్టి సారిస్తారా?? లేదా??. ట్రాఫిక్ అంతరాయం వలన కొన్ని బంకులను తొలగించవలసి వస్తుందని అధికారులు చెబుతున్నారు తహాశీల్దార్ కార్యాలయం వద్ద రెండవ వైపుకుడా బంకుల తొలగించి తహాశీల్దార్ కార్యాలయం కనిపించే విధంగా కార్లు లోనికి, బయటికి ఇబ్బందిలేకున బయటికి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతుల సమస్యల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్తా

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 17**

రైతుల సమస్యల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి, పరిష్కరించే విధంగా గట్టి కృషి చేస్తానని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు గురువారం నాడు ఆయన మండలంలోని కొండాయపాలెం గ్రామంలో జరిగిన పంచాయతీ పండుగ వారోత్సవాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన ఆ గ్రామంలోని పంట పొలాలను పరిశీలించారు ఇటీవల కాలంగా కురుస్తున్న అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ఎమ్మెల్యే కందుల భరోసా ఇచ్చారు అధిక వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదించాలని ఆయన మండల వ్యవసాయ అధికారి జైను లాబ్దిన్ ను ఆదేశించారు తుఫాన్ కారణంగా కురిసిన అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని, వారికి అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే కందుల చెప్పారు అలాగే ఆ గ్రామంలో స్వయంగా పర్యటించిన కందుల గ్రామ సమస్యల్ని పరిశీలించారు కొండయ పాలెం గ్రామస్తుల నుండి వివిధ సమస్యలపై ఇచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

### విపత్తులను ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది


**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 17**



గిద్దలూరు నియోజకవర్గంలో బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వల్ల కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు మరికొన్ని ప్రాంతాలలో ఓ మోస్తారు వర్షాలు కురిసాయి. కొమరోలు, రాచర్ల, అర్ధవీడు ప్రాంతాలలో తుఫాను ప్రభావం తీవ్రస్థాయిలో కనిపించింది. గిద్దలూరు, బేస్తవారిపేట,కంభం ప్రాంతాలలో ఓ మోస్తారు వర్షాలు కురిశాయి. తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ పర్యటించారు. గిద్దలూరు పట్టణంలోని సగిలేరు వాగుకు వరద నీరు వస్తుండడంతో వాగును ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పరిశీలించారు. వాగు ఉధృతి పెరిగితే లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.వివేకానంద కాలనీలో ఇళ్లల్లోకి వర్షపు నీరు రావడంతో అక్కడికి చేరుకుని ఎమ్మెల్యే పరిస్థితిని సమీక్షించారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. చిన్న, పెద్ద సమస్య అనే తేడా లేకుండా తక్షణమే స్పందించి ఆ సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూఅన్నారు. ఇక రాచర్ల మండలంలోని శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయ సమీపంలోని నీటి గుండానికి వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. గుండం లోకి ఎవరు ఈతకు వెళ్లకుండా అధికారులు భద్రత ఏర్పాట్లు చేశారు.గుండ్లకమ్మ వాగుకు వరద నీరు పోటెత్తింది. ఆ నీరంతా కంభం చెరువుకు వచ్చి చేరుతుందని. కొమరోలు లోని పులి వాగుకు వరద ఉధృతి పెరగడంతో అధికారులు అప్రమత్తమయ్యారన్నారు. సూరవారిపల్లి, బాదినేనిపల్లి, గుంతపల్లి పరిసర ప్రాంతాలలో పులి వాగు ప్రవహిస్తుందని. ఆ ప్రాంతంలో అధికారులు భద్రతను ఏర్పాటు చేసి వాగును ఎవరు దాటకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారన్నారు. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ పులి వాగును పరిశీలించి అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇంకా 2 రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

## గిద్దలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన గిద్దలూరు టీడీపీ శ్రేణులు



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 17**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, వాల్మీకి సోదరులు "వాల్మీకి మహర్షి" చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు మాట్లాడుతూ యువగళం లో నారా లోకేష్ వాల్మీకి సోదరులను గుర్తించి అధికారంలోకి రాగానే వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని హామీ ఇచ్చిన మాట ప్రకారమే అధికారికంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా జయంతి వేడుకలు జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగ గా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాన్ నారా లోకేష్, ముత్తుముల అశోక్ రెడ్డి లకు గిద్దలూరు నియోజకవర్గ వాల్మీకి సోదరుల తరుపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, వాల్మీకి నాయకులు నల్లబోతుల శ్రీనివాసులు, నల్లబోతుల అశ్విన్ కుమార్, మండ్ల రంగనాయకులు, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, ఎంవీ సాయి, పట్టణ కౌన్సిలర్ లోక్కు రమేష్, గుర్రం దానియేలు, పందీటి రజిని బాబు, షేక్ అహమ్మద్ బాషా, ఏలిశెట్టి వెంకటప్ప, నిమ్మకాయల శేఖర్, అబ్బు ఓబయ్య, మోడీగారి కృష్ణ, పల్లె పుల్లారెడ్డి, రాబర్ట్, మద్దిలేటి, సాగనబోయిన శ్రీనివాసులు, జిల్లెల్ల సంపత్ రెడ్డి, పసుపుల ప్రసాద్, తదితరులు పాల్గోన్నారు.

# మోదు బోయిన వారి వివాహ వేడుకల్లో దారపనేని

**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 17**



కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య సోదరుడు చెనికల మాధవరావు, సతీమణి జయమ్మ దంపతుల కుమార్తె లక్ష్మీ సౌభాగ్యవతి అన్నపూర్ణ, ఒంగోలు పట్టణ వాస్తవ్యులు మోదుబోయిన లక్ష్మీనారాయణ సతీమణి ప్రభావతి దంపతుల కుమారుడు చిరంజీవి మనోజ్ కుమార్ ల వివాహ వేడుకలు బుధవారం రాత్రి ఒంగోలు పట్టణంలోని బచ్చుల బాలయ్య కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో చెనికల వారి ఆప్తమిత్రులు, శ్రేయోభిలాషి అయినటువంటి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో ఒంగోలు టిడిపి నాయకులు వై వి సుబ్బారావు,తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్దన్ రావు, రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి మోరుబోయిన గంగరాజు యాదవ్, చెనికల పెదమాల కొండయ్య, చిన్న మాల కొండయ్య,కృష్ణ,దారపనేని దేవరింటీ కృష్ణ, మిరియం సుబ్బరాయుడు , మానం మల్లికార్జునరావు, సుబ్బరాయుడునూతలపాటి వెంకటేశ్వర్లు అండ్ బ్రదర్ ,చెనికల మాల కొండయ్య (పెద్దాయన) నాగేశ్వరరావు, రమణ, శ్రీనివాసులు, బొడ్డు వెంకటేశ్వరరావు అండ్ బ్రదర్స్ , చెనికల వారి కుటుంబ సభ్యులు, మోదు బోయిన వారి కుటుంబ సభ్యులు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

# కందుకూరు నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం


## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**వలేటివారిపాలెం పెన్ పవర్, అక్టోబర్ 17**

కందుకూరు నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గం లోని వలేటివారిపాలెం మండలంలో గురువారం పల్లెపండుగ – పంచాయతీ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే సొంత గ్రామమైన బడేవారిపాలెం పంచాయతీలో పండుగ వాతావరణంలో కార్యక్రమము నిర్వహించారు. బడేవారిపాలెం పంచాయితీలో 58 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, 25 లక్ష రూపాయలతో పోకూరు పంచాయతీలో సిసి రోడ్లు మరియు 31 లక్ష రూపాయలు నిధులతో శాఖవరం పంచాయతీలో సిసి రోడ్లు కు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన సొంత గ్రామమైన బడేవారిపాలెంలో ప్రజాప్రతినిధిగా నూతన సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందాన్నిచ్చిందని, గ్రామసభల ద్వారా తెలుసుకున్న సమస్యల పరిష్కారానికి మరియు పంచాయతీ అభివృద్ధికి పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమర్ధవంతమైన నాయకుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలరని ప్రజలు విశ్వసించి నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడం జరిగిందని, దానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర అభివృద్ధికి ఏడుపదుల వయసులో కూడా అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. కందుకూరు నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, పంచాయతీ రాజ్ డిఈ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో నరేంద్ర దేవ్ , పార్టీ నాయకులు పొడపాటి నరసింహం, తాటికొండ సింహాద్రి, తాటికొండ రమేష్, ఇంటూరి ప్రసాద్, ఘట్టమనేని లక్ష్మీనరసింహం సోమినేని తిరుమల, గురజాల బెంజిమెన్, నల్లమోతు రవీంద్ర, వడ్లమూడి వెంకట్రావు, వడ్లమూడి శివయ్య, ఉన్నం పాండురంగారావు మరియు బిజెపి, జనసేన నాయకులు అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.









## సతీమణి రమాదేవికి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి నారాయణ

**– కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టిన నారాయణ**

**– ఆలయంలో ప్రత్యేక పూజలు, క్యాంప్ కార్యాలయంలో సంబరాలు**



**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు అక్టోబర్ 17:**

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పుట్టిన రోజు వేడుకలను, కూటమి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరులోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి నారాయణ చేతుల మీదుగా కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. రమాదేవికి వీడియో కాల్ చేసి హ్యాపీ బర్త్ డే రమా అని నారాయణ విష్ చేయగా హ్యాపీ బర్త్ డే రమాదేవి అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 17**

ఒంగోలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ





**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు అక్టోబర్ 17**

వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టారు. సందర్భంగా ఎస్పీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ రామాయణం స్పూర్తితో ప్రతి ఒక్కరూ మానవత విలువలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు రామాయణంలో రచించిన గొప్ప వ్యక్తి వాల్మీకి ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే మధుర కావ్యం రామాయణం అన్నారు. గొప్ప వ్యాఖ్యాన్ని రచించి యుగాలు మారిన కూడా ఆదర్శంగా నిలిచే విధంగా వాల్మీకి మహర్షి సమాజానికి అందించడం గొప్ప విషయం అన్నారు. రామాయణ కర్త వాల్మీకి స్వగుణ ధర్మముతో మహర్షి గా రూపాంతరం చెందడమే గాక ఆదికవిగా ఎంతో గౌరవించబడి, సాంప్రదాయ రచయితగా కీర్తించబడ్డారని కొనియాడారు. ఆధునిక సమాజంలో మనం ఉపయోగించే ప్రసార కౌశలాలు, కార్యనిర్వహణ కౌశలాలు, ప్రశాసనం, నగర, గ్రామీణ నిర్మాణ యోజన, సార్థకమైన వ్యూహ రచనా నిర్మాణం, ఆంతరిక రక్షణా పద్ధతి, యుద్ధ వ్యూహరచన మొదలైనవాటికి రామాయణ రచన నిధి వంటిదని, ఇంత విలువైన సత్యాలను చెప్పి, ఇంతటి మహత్తర కావ్యాన్ని అందించిన కవి వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో అందరూ నడవాలని సూచించారు.వాల్మీకి జయంతి సంధర్భంగా వారు ప్రబోధించిన ఆశయాలను, పవిత్రమైన ఆలోచనలను ప్రతి ఒక్కరూ జ్ఞప్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యస్.పి.తో పాటు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సౌజన్య, అడిషనల్ యస్.పి. శ్రీనివాసరావు, డిఎస్పి శ్రీనివాసరావు, డి.యస్.పి.(ఎ.ఆర్) వెంకటేశ్వరరావు, గిరిధర్ రావు, చంద్రమౌళి, పోలీస్ కార్యాలయ సూపరింటెండెంట్స్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 17**

వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు నలబోతుల మురళి ఆధ్వర్యంలో కందుకూరు పట్టణ నందు వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శం అనే అన్నారు. దేశానికి అద్భుతమైన గ్రంథం రామాయణ మహా కావ్యాన్ని అందజేసిన గొప్ప మహనీయులని అన్నారు. ఆయనను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోనల్లబోతుల మురళీ, నల్లబోతుల రమేష్, ముతకని హనుమంతరావు, సజ్జల వెంకటేశ్వర్లు(బాబు), జల్లి రంగస్వామి, కాకి మాలకొండయ్య, పాలేటి హైమావతి, గద్ధిరాల రాయుడు, చొప్పర లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పుల్లయ్య గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన సోమిరెడ్డి



**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు అక్టోబర్ 17**

పొదలకూరు మండలం మర్రిపల్లిలో సీనియర్ నాయకులు, టీడీపీ మండల మాజీ అధ్యక్షులు, రాపూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వెంపులూరు పుల్లయ్య గౌడ్ చిత్రపటానికి సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి పుల్లయ్య గౌడ్ తో ఉన్న అను బంధాన్ని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీకి పుల్లయ్య గౌడ్ అందించిన సేవలు ఎనలేనివని, ఆయన మరణం తీరని లోటని పేర్కొన్నారు అనంతరం. వారి కుటుంబ సభ్యులు పరామర్శించి ధైర్యం చెప్పారు.

## తాటిచెర్ల ,నల్లగుంట్ల, బ్రాహ్మణపల్లి, రాజుపాలెం పంచాయతీలలో పల్లె పండుగ వారోత్సవాలు

**అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన అధికారులు.**

**ముత్తరాసుపల్లెలో లో 30 లక్షలతో, అయ్యవారిపల్లిలో 10 లక్షలతో, మధవపల్లెలో 10 లక్షలతో, పామూరు పల్లిలో 10 లక్షలతో రౌతుపల్లెలో 10 లక్షలతో అభివృద్ధి పనులు.**





**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 17**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా గురువారం కొమరోలు మండలంలోని తాటిచెర్ల, నల్లగుంట్ల, బ్రాహ్మణపల్లి, రాజుపాలెం పంచాయతీలలోని గ్రామాలలో పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహించారు. పల్లె పండుగ వారోత్సవాలు లో భాగంగా కొమరోలు మండలంలో అభివృద్ధి పనులు అమలు చేసేందుకు రెండు కోట్ల 50 లక్షలు మంజూరయ్యాయని అధికారులు తెలిపారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కొమరోలు మండలంలో 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహించాలని ముందుగా నిర్ణయించారు. అయితే భారీ వర్షాల కారణంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అధ్యక్షతన 16వ తేదీ జరగవలసిన కార్యక్రమం వాయిదా పడింది .అయితే 17వ తేదీన జరగవలసిన కార్యక్రమాలు యధావిదంగా నిర్వహించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు .ఆ మేరకు గురువారం తాటిచెర్ల పంచాయతీలోని ముత్రాసుపల్లె , నల్లగుంట్ల పంచాయతీలోని అయ్యవారిపల్లె ,రాజుపాలెం పంచాయతీలోని రౌతుపల్లే, బ్రాహ్మణపల్లి పంచాయతీలోని మధవపల్లి ,పామూరు పల్లి గ్రామాలలో సిమెంట్ రోడ్లకు అధికారులు భూమి పూజ చేశారు. పల్లె పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ముత్తరాసు పల్లె లో నిర్వహించిన కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ కార్యక్రమాన్ని హాజరైన అధికారులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు .ఆ కార్యక్రమంలో ఎంపీడీవో మస్తాన్ వలి ఏపీడి భాస్కరరావు ఏపీ ఓ మహాలక్ష్మి దేవి , పి ఆర్ ఏ ఈ ,గ్రామ సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ,ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. అధికారులను సన్మానిస్తున్న టిడిపి మండల శాఖ అధ్యక్షులు వెంకటేశ్వర్లు యాదవ్. సిమెంటు రోడ్లకు భూమి పూజ చేస్తున్న అధికారులు ప్రజాప్రతితులు.

## కందుకూరు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బాలసుబ్రమణ్యం

**ఎమ్మెల్యే ఇంటూరిని కలిసిన డిఎస్పి**






**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 17**

కందుకూరు నూతన డీఎస్పీగా బాలసుబ్రమణ్యం గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల సమయంలో డీఎస్పీగా బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాసరావు కొద్దిరోజుల కిందట బదిలీపై వెళ్ళిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న సుబ్రహ్మణ్యంను నియమించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ అధికారులు ఆయనకు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.

**ఎమ్మెల్యే ఇంటూరుని మర్యాదపూర్వక కలిసిన డిఎస్పి....** కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ను డిఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బాలసుబ్రమణ్యం మర్యాదపూర్వకంగా కలిశారు.



## గ్రానైట్ అక్రమ రవాణా అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వం

**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 17**

గ్రానైట్ అక్రమ రవాణా అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ సైదా తీవ్రంగా విమర్శించారు గురువారం నాడు ఆయన పొదిలిలో మాట్లాడుతూ ప్రభుత్వ తీరు పట్ల విరుచుకుపడ్డారు గత ప్రభుత్వంలో గ్రానైట్ అక్రమ రవాణా ద్వారా వందలకోట్ల ఆదాయం ప్రభుత్వం కోల్పోయింది అన్నారు అయితే ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తెలుగు దేశ ప్రభుత్వం హయాంలో కూడా అదే విధానం కొనసాగుతుందని సైదా విమర్శించారు ప్రపంచ ప్రసిద్ధి చెందిన చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ ను 45 గ్రానైట్ క్వారీల ద్వారా రోజుకు 300 వాహనాల్లో 3200 క్యూబిక్ మీటర్ల గెలాక్సీ గ్రానైట్ తరలింపు జరుగుతుందన్నారు అనధికారికంగా మరో మూడు వేల క్యూబిక్ మీటర్ల రాయి అక్రమంగా తరలిపోతుందని సైదా చెప్పారు ఇందువల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని సైదా ఆక్షేపించారు అయినప్పటికీ సంబంధిత శాఖల అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని సైదా చెప్పారు ఇప్పటికైనా ప్రభుత్వం గ్రానైట్ అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి, అక్రమ రవాణా నిరోధించాలని సైదా డిమాండ్ చేశారు.

## సగిలేరును పరిశీలించిన సబ్ కలెక్టర్



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 17**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ప్రస్తుతం గిద్దలూరులో వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలో ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో గురువారంమార్కాపురం సబ్ కలెక్టర్ సహధిత్ వెంకట త్రివినాగ్ గిద్దలూరులోని సగిలేరు వాగు పరివాహ ప్రాంతాలను పరిశీలించారు. సగిలేరు వాగుకు సంబంధించి పూర్తి వివరాలను గిద్దలూరు ఎమ్మార్వో ఆంజనేయ రెడ్డి సబ్ కలెక్టర్ కు వివరించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుఫాన్ వల్ల పరిస్థితులను ఎదురుకోవడానికి సిద్ధంగా ఉండాలని సబ్ కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ వైపి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలకు అనుమతి ఇచ్చిన దొడ్డవరం మాజీ సెక్రటరీ అజయ్ కీర్తి




**మద్దిపాడు మండలం దొడ్డవరం పెన్ పవర్ అక్టోబర్ 17.**

మద్దిపాడు మండలం దొడ్డవరం గ్రామంలో ఒక సంవత్సరం కాలం సెక్రెటరీ పని చేసిన అజయ్ కీర్తి గ్రామంలో చాలా అక్రమ కట్టడాలకు లంచం తీసుకొని అనుమతి ఇచ్చినట్టుగా ఇప్పుడు అన్ని వెలుగులోకి వస్తున్నాయి ఇది ఇట్లా ఉంటే అక్రమంగా గ్రామ సర్పంచ్ అనుమతులు లేకుండా పెట్రోల్ బంకు అనుమతించి గ్రామంలో చాలా ఇబ్బందికరమైన ప్రదేశంలో పెట్రోల్ బంకునిపెట్టి నడుపుతున్నట్టుగా గ్రామ ప్రజలు చెబుతున్నారు ఇవే కాకుండా గ్రామంలో చాలా అక్రమ కట్టడాలకు లంచం తీసుకొని అనుమతించినట్టుగా చెబుతున్నారు దీని మీద వెంటనే అధికారులు చర్య తీసుకోవాలని గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా కల్పించాలని గ్రామవాసులు మరియు గ్రామ సర్పంచి తెలియజేస్తున్నారు.

## పామూరులో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

### యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, ఇర్రి కోటిరెడ్డి, మండల రమణయ్య




**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 17**

పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు తెలుగుదేశం నాయకులు శ్రీ శ్రీ శ్రీవాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యరవ శ్రీనివాసులు ,ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు ఇర్రి కోటిరెడ్డి, వాల్మీకి జయంతి సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి సోదరులు టిడిపి మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు మండ్ల రమణయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంద అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి హరిబాబు, షేక్ హాజీగౌస్ బాషా, షేక్ ఖజా రహమతుల్లా ,కావిటి సుబ్బయ్య ,పందిటీహరీష్ బత్తుల సత్యం గుత్తి మహేష్ షేక్ నాయిబ్ రసూల్ (కావేరి) శేషం మోషే కొండ నరసింహులు, మీనిగ శ్రీను,మండ్ల మల్లికార్జున, నల్లబోతుల వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో నిర్వహించారు. మరియు టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీ పై శనగలు పంపిణీకి సిద్ధం

### వ్యవసాయ అధికారి ప్రసన్న రంగలక్ష్మి

**కొనకనమిట్ల పెన్ పవర్ అక్టోబర్ 17**

25 శాతం రాయితీతో మండలంలోని రైతులకు శనగలు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాయాని వ్యవసాయ అధికారి ప్రసన్న రంగలక్ష్మి అన్నారు.గురువారం పెద్దారికట్ల రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి అవసరమైన రైతుల పేర్లు నమోదు చేయడం జరిగిందని ఆమె అన్నారు.మండలానికి 269 క్వింటాలు శనగలు మంజూరు చెయ్యడం జరిగిందని ఈసందర్భంగా తెలియచేశారు.మండలంలోని పెద్దారికట్ల, చింతకుంట రైతు సేవా కేంద్రాలలో శనగలు పంపిణీ చేస్తున్నామని, కావలసిన రైతులు ముందుగా పేర్లు నమోదు చేసుకొని క్వింటాకు రూ.7050/- రూపాయలు చెల్లించాలన్నారు. నగదు చెల్లించిన తర్వాత శనగలు పంపిణీ చేయడం జరుగుతుందిని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏ.ఓ కోరారు.

# ట్రంకు రోడ్డు విస్తరణ పనులకు వ్యాపారస్తులు సహకరించాలి

### *మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్.*

**కావలి, పెన్ పవర్ అక్టోబర్ 17**

కావలి పట్టణంలో ట్రంకు రోడ్డు విస్తరణలో భాగంగా ట్రాఫిక్ రద్దీ కారణంగా ప్రజలు రాకపోక సౌకర్యాలు కలగకుండా ఉండేందుకు కావలి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి రూపకల్పన చేశారని, వారి ఆదేశాల మేరకు గురువారం కావలి పట్టణంలో ని ట్రంక్ రోడ్లోలో ఉన్న ఆక్రమణలను లను తొలగిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రజల రద్దీని దృష్టిలో పెట్టుకొని ద్విచక్ర,కారు, వాహనదారులు ప్రమాదాలు గురికాకుండా ప్రజలు సౌకర్యవంతంగా ఉండేందుకు ఆక్రమణదారులు ప్రజలు రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కావలి పట్టణం సుందరంగా తీర్చిదిద్దేందుకు పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు, వస్తువులు కొనేందుకు షాపు కి వచ్చినప్పుడు కనీసం ద్విచక్ర వాహనం పెట్టుకోవడానికి కూడా



స్థలము లేకుండా అనేక విధాలుగా పట్టణ ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రహించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కావలి మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్



కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పోలీసులు పాల్గొని, ట్రాఫిక్ కి అంతరాయం లేకుండా చూడడం జరిగింది.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**కావలి :పెన్ పవర్ అక్టోబర్ 17**

దగదర్తి మండలం నారాయణపురం గ్రామంలో శ్రీ మాధవయ్య స్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మిస్తున్న ధ్వజస్తంభం,విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డ గురువారం పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. గ్రామస్తులతో కలిసి విగ్రహాల ప్రతిష్ట, ధ్వజస్తంభం కార్యక్రమంలో పాల్గొని అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ ప్రతిష్ట మహోత్సవంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, టిడిపి నాయకులు శ్రీహరి నాయుడు, మారుబోయిన వేణుగోపాల్, గోపిసాని శీనయ్య, డేగ అంకయ్య, పులి శ్రీనివాసులు, పులి సురేష్, గద్దగుంట మాధవరావు, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిద్దలూరులో నాలుగు రోజులుగా ఒక మోస్తరు వర్షం

### పంటలకు పెద్ద ఇబ్బంది లేదంటున్న వ్యవసాయాధికారులు

### పొగాకుకు కూడా మేలే ,అక్కడక్కడా పొలాల్లో నీరు నిలిచిన వ్యవసాయశాఖ సూచనలు పాటించాలి



**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 17**

గిద్దలూరు మండలంలో గత నాలుగు రోజులుగా అల్పపీడన ప్రభావంతో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి . వర్షాలకు పెద్దగా వాగులు వంకలు పొంగి పొర్లిన దాఖలాలు లేవు , సగిలేరు వాగు కూడా పెద్దగా రాలేదు అట్లే ఏనుమలేరు వాగు అదేపరిస్తితి. కొన్ని చోట్ల వర్షానికి ఇండ్లలోకి నీరు వచ్చింది, అయితే ఎమ్మెల్యే అశోకరెడ్డి ఆయా ప్రాంతాలకు వెళ్లి పరిస్థితులు తెలుసుకొని వెంటనే వర్షపునీరు బయటికి వెళ్లే విధంగా చ్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఒకటి రెండు, సంఘటనలు మినహా పెద్దప్రమాదాలు చోటుచేసు కోలేదని చెప్పాలి ,మండలంలో గత మే మాసం నుంచి సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ వర్షాలు కురిశాయి . అధికార గణాంకాల ప్రకారం మే లో సాధారణ వర్షపాతం26. 86 మీమీలు కాగా49. 4 మీమీ లు నమోదయింది,జూన్ లో 51 .00 మీ మీలకు 195.6 మీమీ లు, జూలై లో 100.40 మీమీ లకు 133.2 మీమీ లు,ఆగస్టు లో 101 .00మీమీ లకు168 .2 మీమీ లు సెప్టెంబర్ లో 83 .40 కి 103.00 మీమీ ఆక్టోబర్ లో140.80 మీమీ లకు గాను 97.6మీమీ లు మాత్రమే వర్షపాతం నమోదైంది ఇక నెలలో 10వ తేదీనుండి తుఫాన్ ప్రభావం తో వరుసగా1.4మీమీ లు 4.20,19.60, 48.20 16 రాత్రి 24.20 మీ మీ లు నమోదైంది .ఈ వర్షాలకు పంటలు అంతగా దెబ్బతినలేదని ,ఎక్కడైనా పొలాల్లో నీరు నిలిచి ఉంటే వ్యవసాయశాఖ , ఉద్యానవన శాఖ అధికారులు సూచనలు సలహాలు పాటించి పంటలను సంరక్షించుకోవాలని చూచిస్తున్నారు.

# వాల్మీకి జయంతి వేడుకలు

### స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు



**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 17**


పట్టణములోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గురువారం శ్రీశ్రీశ్రీ వాల్మీకి జయంతి స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ కొండలరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యా కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి వాల్మీకి చిత్రానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాణ భారతీయ ఇతిహాసమైన రామాయణాన్ని రచించిన ఘనత పొందిన వాల్మీకి మహర్షి జన్మదినాన్ని వాల్మీకి జయంతిగా జరుపుకుంటారు. హిందూ సంప్రదాయంలో, వాల్మీకి గొప్ప కవులు మరియు ఋషులలో ఒకరిగా గౌరవించబడ్డారు. అతని రచనలలో ఒకటైన రామాయణం శ్రీరాముడు, అతని భార్య సీత మరియు వారి సహచరుడు హనుమంతుని కథను చెబుతుంది. భక్తితో, భక్తులు వాల్మీకి జయంతిని స్మరించుకుంటారు, ఇది ప్రార్థన చేయడానికి, రామాయణం నుండి పద్యాలను పఠించడానికి మరియు ఇతిహాసం బోధించే పాఠాలు మరియు ఆదర్శాలను పరిగణనలోకి తీసుకునే రోజు. ఇది జ్ఞానం, నైతికత మరియు రామాయణం నేర్పిన శాశ్వతమైన పాఠాల వేడుక.హిందూ చాంద్రమానం ప్రకారం, వాల్మీకి జయంతి సాధారణంగా అశ్వినీ మాసంలో పౌర్ణమి (పూర్ణిమ) వస్తుంది. వేడుకలలో సత్సంగాలు (ఆధ్యాత్మిక చర్చలు), రామాయణం చదవడం లేదా వినడం మరియు సాహిత్యం మరియు ఆధ్యాత్మికతకు వాల్మీకి చేసిన కృషి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పే అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వాల్మీకి సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు చేయూత

### ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డికి చెక్కును అందజేసిన జవహర్ భారతి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్.

**కావలి పెన్ పవర్ అక్టోబర్ 17**

కావలి పట్టణంలోని జవహర్ భారతి కాలేజ్ యాజమాన్యం. అధ్యాపక బృందం మరియు విద్యార్థులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం కోసం లక్ష రూపాయల ఫండ్ కలెక్ట్ చేసి గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి ని కలిసి చెక్కును అందజేసిన జవహర్ భారతి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం నాయుడు, మరియు అధ్యాపక బృందం. విజయవాడ వరద బాధితులకు సహాయం చేసేందుకు ముందుకొచ్చిన జవహర్ భారతి యాజమాన్యానికి,అధ్యాక బృందానికి,విద్యార్థులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం నాయుడు, మాల్యాద్రి, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ బ్యూలా,జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ శామ్యూల్ రాజ్, భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం,ఎన్ఎస్ఎస్



ఆఫీసర్ నాగేశ్వరరావు.అయబ్ అహ్మద్ పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాల కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభం

**వలేటివారిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 17**

50 శాతం రాయితీ పై పచ్చరొట్ట విత్తనాలు కొరకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని ఏఓ ఎం హేమంత్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. జనుము, జీలుగా మరియు పిల్లి పెసర విత్తనాలు కావలసిన రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రం నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి చెప్పారు. జీలుగా ( ధర క్వింటాలలో) పూర్తి ధర రూ. 8,880 సబ్సిడీ రూ. 4400 రైతు చెల్లించవలసినది రూ. 4,400, జనములు( ధర క్వింటాలలో) పూర్తి ధర రూ 8,800 సబ్సిడీ 4,400 రైతు చెల్లించవలసింది రూ. 4,400 , పిల్లి పెసర ( ధర క్వింటాలలో) పూర్తి ధర రూ. 13,400 సబ్సిడీ రూ. 6,700 రైతు చెల్లించవలసింది రూ. 6,700 , కావాల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డ్, దరఖాస్తు పత్రం మరియు మొబైల్ ఫోన్ తీసుకోని సంబంధిత రైతు భరోసా కేంద్రంలోని వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకులను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోని అక్కడే నగదు చెల్లించాలని తెలిపారు . విత్తనాల కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు పది రోజుల్లో రైతు భరోసా కేంద్రం కు విత్తనాలు తెప్పించడం జరుగుతుందని చెప్పారు.

## దొనకొండ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన త్రిపురాంతకం సీఐ జి అస్సాన్




**దొనకొండ అక్టోబర్ 17 పెన్ పవర్**

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సందర్శించిన త్రిపురాంతకం సీఐ జి అస్సాన్ క్షుణ్ణంగా రికార్డులు తనిఖీ చేసి పెండింగ్ కేసులపై దృష్టి సాధించారు అనంతరం సిబ్బందితో మాట్లాడటం జరిగింది. ప్రకాశం జిల్లా దొనకొండ లో పోలీస్ స్టేషన్ ను సామాజిక తనిఖీల్లో భాగంగా తనిఖీలు నిర్వహించారు అనంతరం రికార్డులు మరియు పెండింగ్ కేసులు పోలీస్ స్టేషన్ స్థితిగతులను గమనించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు అనంతరం ప్రజలను ఉద్దేశించి గంజాయి మరియు బెల్టు షాపు లాంటివి ఆరు బయట మద్యం సేవించడం వాహనాలపై మద్యం సేవించి నడపటం పోలీస్ స్టేషన్లో పెండింగ్ ఉన్న కేసులు వారెత్తిగతిన పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేయాలంటూ పలు అంశములను సూచించారు ఇందులో భాగంగా మా వారధి న్యూస్ మీడియాతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా త్రిపురాంతకం సిఐ జి అస్సాన్ మాట్లాడుతూ ఈరోజు సామాజిక తనిఖీలు భాగంగా దొనకొండ పోలీస్ స్టేషన్ను సందర్శించడమైనదని అందులో భాగంగా పెండింగ్ కేసులు మరియు తదితరాంశంలపై సిబ్బందితో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దొనకొండ ఎస్సై కే విజయ్ కుమార్, మాట్లాడుతూ అక్రమ మద్యం తరలింపు మరియు చట్ట విరుద్ధమైన కార్యాలకు చెక్కు పెట్టుటకు పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని ఎవరు కూడా చట్ట విరుద్ధంగా ప్రవర్తించటం చట్టపరమైన చర్యలు తీసుకుంటారంటూ తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన అధికారులు



**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు అక్టోబర్ 17**

గత నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుసదతున్న వర్షాలకు దెబ్బతిన్న వరి పంటలను వ్యవసాయ శాఖ అధికారులు గురువారం పరిశీలించారు. మండలంలోని కోటితీర్థం, తూర్పుకంభంపాడు గ్రామాల్లో వారు పర్యటించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. 50 గ్రాముల ఉప్పు లీటర్ నీళ్లలో కలిపి పిచికారి చేయాలన్నారు. వచ్చే సంవత్సరం నుండి సెప్టెంబరు మొదటి రెండు వారాల్లో పంట చేతికొచ్చే విధంగా ముందుగానే వరి నాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పీడీ శివన్నారాయణ, కెవివి కో-ఆర్డినేటర్ శివ జ్యోతి, వ్యవసాయ శాస్త్రవేత్తలు సురేఖ, నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి శశిధర్, గ్రామ వ్యవసాయ సహాయకులు హాసన్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు








**పెన్ పవర్ పెద్ద దోర్నాల అక్టోబర్ 17**

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి సంఘం నాయకులు భోగం పుల్లయ్య తెలిపారు గురువారం పట్టణంలోని నటరాజ్ సెంటర్ లో వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి విగ్రహానికి.పూలమాలలతో ఘనంగా నివాళి అర్పించారు ఎస్సై వి మహేష్ ఆర్ఐ మండ్ల ప్రసాద్ డాక్టర్ అరుణ్ కుమార్ టిడిపి కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి బట్టు సుధాకర్ రెడ్డి వాల్మీకి నాయకులు బోగ్యం పుల్లయ్య కన్నెగంటి శీను మండ్ల రమణయ్య మండ్ల వెంకటరంగయ్య స్వామి మీనిగా కాశరాములు తోకల వెంకటేశ్వర్లు బోగ్యం.వెంకటేశ్వర్లు వాల్మీకి సంఘ నాయకులు బోగ్యం పుల్లయ్య మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అలాగే ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న వాల్మీకులు ఎస్టీలుగా ఉన్నారు మైదానం ప్రాంతాల్లో ఉన్న వాల్మీకులు బిసి.ఏ జాబితాలో ఉన్నారు ప్రాంతీయ విభేదాలు తొలగించి అన్ని జిల్లాలలో ఉన్న వాల్మీకులను ఎస్టీలుగా చేర్చాలని డిమాండ్ చేశారు వాల్మీకులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని 100 కోట్ల నిధులతో మంజూరు చేయాలని వాల్మీకులకు కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని కోరుతున్నారు అలాగే 2017 డిసెంబర్ ఇప్పుడున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్ని జిల్లాల సర్వే చేసి సత్య పాల్ కమిటీ నివేదికన రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర చేయించినారు ఫైల్ ఢిల్లీకి పంపించారు త్వరగా వచ్చే పార్లమెంట్లో ఆమోద ముద్ర వేయించాలని ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకోవాలని కోరారు వాల్మీకి జయంతి అధికారికంగా సెలవు దినముగా ప్రకటించాలని కోరారు. అనంతరం తీర్థ ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## కొలమాసనపల్లిలో అంగరంగ వైభవంగా వాల్మీకి జయంతి వేడుకలు



**పలమనేరు అక్టోబరు 17,(పెన్ పవర్)**

రూరల్ మండలం కొలమాసనపల్లె పంచాయతీ నందు గొల్లపల్లి గ్రామంలో శ్రీఆరిమాను గంగమ్మగుడి వద్ద నుండి గురువారం వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని పుష్ప పల్లకిలో ఉంచి, కోలాటాలు, చెక్కభజనలు, పిల్లనగ్రోవులు, బల్లారిడ్రమ్స్,డీజేలతో పంచాయితీ లోని అన్ని గ్రామాల వాల్మీకిబోయలు కలసి కొలమాసనపల్లిలో వాల్మీకి దేవాలయం వద్దకు ఊరేగింపుగా వచ్చారు.ఇలా ఎంతో అంగరంగ వైభవంగా మెరివని చేయడం జరిగింది.ఈసందర్భంగా వాల్మీకి ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గురుమూర్తి మాట్లాడుతూ.. ఐక్యతతో కలిసి కట్టుగా పోరాడితే మన చిరకాల వాంఛ అయిన ఎస్టీహోదా అనేది సాద్యం అవుతుందని ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం తప్పక మన కోరిక తీరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీలోని వాల్మీకి సంఘ నాయకులు,బీసీ నాయకుడు పూసల రవి, శంకర్, రామ్మోహన్, శ్రీనివాసులు,హరి ప్రసాద్, ఎస్.వి.రమణ తదితరులు పాల్గోన్నారు.

## నూతన మద్యం షాపులు నేటి నుండి ప్రారంభం సీఐ కే శ్రీనివాసరావు





**దొనకొండ అక్టోబర్ 17 పెన్ పవర్**

మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మద్యం టెండర్లపై పలువురు టెండర్లు వేయడమైనది ఇందులో భాగంగా కే శ్రీనివాసరావు సిఐ దర్శి పాత మద్యం షాపులు పర్మిషన్ ముగియడంతో క్రొత్త మద్యం షాపులు ప్రారంభమవుతున్నాయంటూ పాత మద్యం బాటిళ్లు గోడౌన్ పంపిస్తున్నట్లుగా నూతన టండర్లు పాడుకున్న వ్యక్తులకి మరల నూతన సరుకు అందించనున్నట్లు సీఐ ప్రొబిషన్ కే శ్రీనివాసరావు తెలిపారు, దొనకొండ లో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టండర్ల ప్రక్రియలో భాగంగా దొనకొండ లో మూడు మద్యం షాపులకు టెండర్లు వేయటం జరిగింది ఇందులో లాటరీ ద్వారా తీసిన వ్యక్తులు రేపటినుండి కొత్త మద్యం షాపులో ప్రారంభించనున్నట్లు సిఐ శ్రీనివాసరావు తెలిపారు ఇందులో భాగంగా నిలువ ఉన్న సరుకును లెక్క చూసి గోడౌన్ కు పంపించనున్నట్లు నూతన టెండర్లు ప్రక్రియ లైసెన్సులు వచ్చినవారు కొత్త మద్యం తెచ్చుకొనుటకు వారికి అంగీకారాన్ని తెలియజేస్తూ డేట్ ఎక్స్ పైడ్ అయిపోయిన మద్యం బాటిల్ను గోడౌన్ పంపించనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రొబిషన్ సీఐ కే శ్రీనివాస్ రావు పెన్ పవర్ న్యూస్ తో తో మాట్లాడుతూ ఈరోజు నుండి నూతన మద్యం షాపులు ప్రారంభమవుతున్నాయంటూ ఆయన తెలియజేశారు పాత మద్యం బాటిల్లు పాత స్టోరేజ్ సరుకుని గోడౌన్ పంపిస్తున్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ విఆర్ఓ హరినారాయణ మరియు సిబ్బంది సీఐ ప్రొబిషన్ కే శ్రీనివాసరావు, నాగరాజు, కదం, ఫిరా, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వర్షాలు కురుస్తున్నందువల్ల విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ.**

**తగిన జాగ్రత్తలు పాటించి ప్రమాదాల నుంచి కాపాడుకోవాలని సూచన.**

**కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు.**



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 17**

వర్షాలు కురుస్తున్నందువల్ల విద్యుత్ ప్రమాదాల నుంచి రక్షించుకునేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంలోని ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని, దీనితో నేల తేమగా మారి ఉన్నదని ఆయన చెప్పారు .అందువల్ల ప్రజలు తడిసిన విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, తడిచేతులతో స్టార్టర్లు, మోటార్లు తాకవద్దని, విద్యుత్ లైన్ కు తగులుతున్న చెట్లను ముట్టుకోవద్దని ఆయన చెప్పారు.విద్యుత్తు లైనులకు చెట్ల కొమ్మలు తగిలినట్లుగా గుర్తించి వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు లేదా సిబ్బందికి తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఇంట్లో స్విచ్ బోర్డులను తడిచేతులతో ముట్టుకోవద్దని, అంతేగాక విద్యుత్ పరికరాలను తడిచేతులతో తాకవద్దని ఆయన సూచించారు.చిన్న పిల్లలు కరెంటు వస్తువులను తాకకుండా పెద్దలు తగు జాగ్రత్త తీసుకోవాలని, ఉతికిన బట్టలు ఇనుప తీగలపై ఆరవేయవద్దని, గాలి వర్షం వలన తెగిపడిన విద్యుత్ లైన్లను, విరిగిపడ్డ స్తంభాలను తాకవద్దని, కరెంటు లైన్ ల కింద నిలబడి సెల్ ఫోన్ మాట్లాడవద్దని, ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ సక్రమంగా అయిందో లేదో గుర్తించి గుర్తించాలని ఒకవేళ డామేజ్ అయి ఉంటే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి తెలియజేయాలన్నారు. పొలాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపడినట్లుగా లేదా ,విద్యుత్ తీగలు తెగిపడినట్లుగా గుర్తించిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి సమాచారం అందించి ప్రమాదాల నివారణకు సహకరించాలని శ్రీనివాసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ ఇంకా కొన్ని రోజులు నేల తేమగా ఉంటుందని, విద్యుత్ స్తంభాలు కూడా తేమ కలిగి ఉంటాయని అందువల్ల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రమాదాల నుంచి కాపాడుకోవాలని ఆయన కోరారు.

## శ్రీవర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీకళాశాల జాబ్ మేళాలో 31మంది ఎంపిక

**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు**




**పలమనేరు అక్టోబర్ 17(పెన్ పవర్)**

పట్టణంలోని శ్రీవర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీకళాశాలలో గురువారం జాబ్ మేళాను రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ సీడప్ మరియు డి.ఆర్.డి.ఏ లు సంయుక్తంగా నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...జాబ్ మేళాకు వైస్ ప్రిన్సిపాల్ జి.ఎం.ఎస్ షణ్ముగం, కే.సి.హెచ్.వి. సుబ్బయ్య నాయుడు. ఏపీ.ఎస్.ఎస్.డి.సి, ఎస్.పి.ఓ.సి.లకు చెందిన ఏపీ.ఎస్.ఎస్. డి.సి.జిల్లా ప్లేస్మెంట్ అధికారి చైతన్య, సీడప్ జిల్లా ప్లేస్మెంట్ అధికారి లోకేష్,ఏపీ ఎస్.ఎస్.డి.సి.ఎన్.టి. ఓ.పవన్ కుమార్, కోఆర్డినేటర్ సిసింద్రీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన జాబ్ మేళాలో వివిధ బహుళ జాతీయ కంపెనీలు డాక్టర్ రెడ్డీస్ లేబరీస్ ఫౌండేషన్,క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ్ లిమిటెడ్,కూల్ మాన్ సర్వీసులకు చెందిన ప్రతినిధులు హాజరు కాగా సుమారు నిరుద్యోగ యువతీ, యువకులు 68మంది హాజరయ్యారని ఇందులో 31మందికి ఉద్యోగ అవకాశాలు పొందారని ఆయన తెలిపారు.

## పొట్లూరులో గడపగడపకు క్లోరిన్ మాత్రలు పంపిణీ

**కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీఓ -నేటి నుండి 16 సచివాలయాలలో పంపిణీ**





**గుడ్లూరు, పెన్ పవర్, అక్టోబర్ 17**

తుఫాను మరియు భారీ వర్షాలు అనంతరం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉన్నందున మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఇంటింటికి క్లోరిన్ టాబ్లెట్లను వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా పోట్లూరు గ్రామంలోని బీసీ కాలనీలో స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మారుతీరావు ఆధ్వర్యంలో జరుగగా, ముఖ్యఅతిథిగా ఎంపీడీవో వై.వెంకటేశ్వరరావు పాల్గొని ఇంటింటికి క్లోరిన్ టాబ్లెట్లను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యంగా గృహిణులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ కాచిచల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు. క్లోరిన్ టాబ్లెట్లను బిందెలో గాని కుండలో గాని వేసిన అనంతరం అర్ధ గంట సేపు నీటిని కదల్చకుండా ఉంచి, అనంతరం త్రాగినట్లయితే అంటువ్యాధులు ప్రబలే అవకాశం లేకుండా ఉంటుందని తెలియజేశారు. వీటితో పాటు ఇంటి పరిసరాల పరిశుభ్రతపై కూడా దృష్టి పెట్టాలని గ్రామస్తులకు సూచించారు. నేటి నుండి 16 సచివాలయంల ఏ.ఎన్ ఎం లకు క్లోరిన్ టాబ్లెట్స్ డిస్ట్రిబ్యూషన్ ఉంటుందన్నారు. ఈ వర్షాకాలంలో ప్రతీ గృహమునకు ఏ.ఎన్.ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎం.ఎల్.హెచ్.పీల ద్వారా ప్రజలకు నేటి నుండి పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతీ ఓవర్ హెడ్ ట్యాంక్ ను పంచాయతీవారు ప్రతీ పక్షం రోజులకు క్లీన్ చేస్తారని, గ్రామాల్లో ఏమైనా జ్వరాలు ఉంటే ఆశా కార్యకర్తలు కు, ఏ.ఎన్.ఎం లకు తెలియపరచాలని స్థానిక వైద్యాధికారి మారుతీరావు సూచించారు.ఈ కార్యక్రమంలో సీ.హెచ్.ఓ భాస్కర్ రావు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీలత, ఐసిడిఎస్ సూపర్వైజర్ నీలాంబరం, ఉపాధి హామీ సిబ్బంది, ఏఇ హౌసింగ్ వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.హెచ్.పీ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై బండ్లు పెడితే నడ్డి విరుస్తాం





**వలేటివారిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 17**

నడిరోడ్డుపై బండ్లు పెట్టి బాతాకానీలు చేస్తే నడ్డి విరుస్తామని ఎస్సై ఎం . నాయుడు అన్నారు. టాపిక్ నియంత్రణకు చర్యలేవి అనే కథనం ఈ నెల 7తారీఖున పెన్ పవర్ పత్రికలో ప్రచురించిన సంగతి పాఠకులకు విధితమే. పెన్ పవర్ కథనంపై ఎస్సై మరిడి నాయుడు స్పందించారు. రోడ్లపై వాహనాలు నిలిపి దుకాణాల దగ్గర బాతాకానీలు చేస్తే నడ్డి విరుస్తామని వాహనదారులను హెచ్చరించారు . టూ వీలర్ వాహణాలను రోడ్డు పక్కనపెట్టి రాకపోకలకు ఇబ్బందులు కలిగించవద్దని ఆయన అన్నారు.అలాగే లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తప్పనిసరిగా వాహనాలకు సరైన పత్రాలతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. హెల్మెట్ ధరించడం వలన ప్రమాదాలు జరిగినప్పుడు ప్రమాదం బారి నుండి రక్షించుకోవచ్చునని తెలిపారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరాజు, కానిస్టేబుల్ నరేంద్ర, పవణ్ కళ్యాణ్, మహేంద్ర, నాయుడు ఉన్నారు.

## శ్రీవర్ర చెన్నారెడ్డి డిగ్రీ కళాశాలలో వాల్మీకి మహర్షిజయంతి





**పలమనేరు అక్టోబరు 17,(పెన్ పవర్):**

శ్రీవర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీకళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో గురువారం ప్రిన్సిపాల్ డాక్టర్ బాబు ఆధ్వక్షతన వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..వాల్మీకి జీవితం మనకు ఆదర్శ ప్రాయమని,ఆయన జీవితాన్ని పరిశీలిస్తే చేసిన తప్పును తెలుసుకొని పరివర్తన చెందడము వాల్మీకి మహర్షి జీవితంద్వారా మనం గ్రహించాలని ఆయన సూచించారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఈ.వాసు మాట్లాడుతూ.. ప్రారంభంలో దొంగగా జీవితాన్ని ప్రారంభించి,నారద మహర్షి ద్వారా జ్ఞానోదయం పొంది ,కఠోర మైన తపస్సు చేసి రత్నాకర్ గా ఉన్న పేరు వాల్మీకిగా మార్పు చెందిన తరువాత ఆధికావ్యంగా పేరొందిన రామాయణం ను సంస్కృతములో రచించారు.కాబట్టి మనందరికీ ఒక గొప్ప కావ్యాన్ని అందించడమే కాకుండా తన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షణ్ముగం,అధ్యాపకులు డాక్టర్ కె.వి.చిదంబరం, డాక్టర్ నందీశ్వరయ్య,సుబ్బయ్య నాయుడు మరియు ఇతర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి యే పల్లె పండుగ కార్యక్రమ లక్ష్యం

**చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య**

**ఈపూరుపాలెంలో రూ.30 లక్షల వ్యయంతో**

**నిర్మించను న్న సీసీ రోడ్లకు శంకుస్థాపన**



**చీరాల, అక్టోబర్ 17,పెన్ పవర్**

గ్రామాల అభివృద్ధియే, పల్లె పండుగ కార్యక్రమ లక్ష్య మని, ఎన్డీఏ సర్కార్తోనే గ్రా మ స్వరాజ్యం, గ్రామాల అభి వృద్ధి సాధ్యమవుతుందని, చీరాల శాసన సభ్యులు మ ద్దులూరి మాల కొండయ్య అన్నారు. చీరాల నియోజక వర్గ వ్యాప్తంగా కొనసాగుతు న్న, పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమాలలో, ఎమ్మెల్యే కొండయ్య పాల్గొని, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక పూ జలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడు తూ, రాష్ట్రంలో అభివృద్ధి పను లకు, కూటమి సర్కారు శ్రీకారం చుట్టి, వేగవంతం చేసిందని, ఐదేళ్ల పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగిన తర్వాత, మళ్ళీ గ్రామాలు అభివృద్ధి బాట పడుతున్నాయన్నారు. గ్రామసభల్లో ఆమోదించిన 30 వేల పనులకు సంబంధించిన పనులు, నేటి నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా, పల్లె పం డుగ - ప్రగతికి అండగా, వారో త్సవాలలో భాగంగా,చీరాల మండలం, ఈపూరు పాలెం గ్రామంలో రూ.30లక్షల వ్య యంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు ఎమ్మెల్యే కొండయ్య శంకుస్థాపన చేశారు. గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో, ఏపీ ప్రభుత్వ పల్లె పండుగ కార్యక్ర మానికి శ్రీకారం చుట్టిన, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూ టి సీఎం పవన్ కళ్యాణ్ లకు, ప్రత్యేకంగా ధన్యవాదాలు తె లుపుతున్నట్లు, చీరాల ఎమ్మె ల్యే మద్దులూరి మాలకొండ య్య పేర్కొన్నారు. ఒకే రోజు 13,326 పంచాయతీ గ్రామస భలు, అభివృద్ధి పనులకు తీర్మానాలు చేయడం, చారిత్రా త్మకమన్నారు. పల్లె పండుగలో రూ.4,500 కోట్లతో, 30 వేల పనులు చేపడుతున్నామన్నా రు. సంక్రాంతిలోపు గ్రామాల్లో, 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లను,పూర్తిచేయాలనే లక్ష్యం తో, పని చేస్తున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచా యతీలను నిర్వీర్యం చేసి, స ర్పంచులు భిక్షాటన చేసేలా చేసిందని, జగన్ పాలనలో తట్ట మట్టి వేయకుండా, పంచా యతీ నిధులను కూడా దారి మళ్లించారని ఎమ్మెల్యే కొండ య్య ఆరోపించారు. కార్యక్ర మంలో అధికారులు, కూటమి పార్టీ నేతలు, నాయకులు, కా ర్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.

## గిద్దలూరులో ట్రాఫిక్ నియంత్రణలో అర్బన్ సీఐ. సురేష్

**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 17**

గిద్దలూరు పట్టణంలోని రాచర్ల గేట్ సెంటర్ వద్ద రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారు. ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకొని భారీకెట్స్ ను ఏర్పాటు చేసి స్వయంగా అర్బన్ సిఐ సురేష్ ట్రాఫిక్ నియంత్రణ చేస్తున్నారు. ప్రజలు వాహన దారులు ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని తెలిపారు.



## చెరువును తలపిస్తున్న సింగరాయకొండ ఆర్టీసీ బస్టాండ్...



**సింగరాయకొండ పెన్ పవర్ అక్టోబర్ 17**

గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాల ప్రభావంతో ఆర్టిసి బస్టాండ్ జలమయం అయింది. ఆర్టీసీ బస్టాండ్ లోపలికి వెళ్లే రోడ్లన్నీ పూర్తిగా నీట మునిగిపోయాయి. దీంతో బస్టాండ్ లోకి రాకపోకల కొనసాగించాలంటే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో నీరు బయటకు వెళ్లే మార్గం లేక బస్టాండ్ లో నీరు నిలిచిపోయింది. అధికారులు చర్యలు చేపట్టి ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## గ్రామాల అభివృద్దే లక్ష్యం






**వలేటివారిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 17**

గ్రామాల అభివృద్దే లక్ష్యమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని పల్లెపండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు . ముందుగా బడేవారిపాలెం పంచాయితీలో 58 లక్షల రూపాయలతో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం 25 లక్ష రూపాయలతో పోకూరు పంచాయతీలో సిసి రోడ్లు మరియు 31 లక్ష రూపాయలు నిధులతో శాఖవరం పంచాయతీలో సిసి రోడ్లు కు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన సొంత గ్రామమైన బడేవారిపాలెంలో ప్రజాప్రతినిధిగా నూతన సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందాన్నిచ్చిందని, గ్రామసభల ద్వారా తెలుసుకున్న సమస్యల పరిష్కారానికి మరియు పంచాయతీ అభివృద్ధికి పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలరని అన్నారు . కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర అభివృద్ధికి ఏడుపదుల వయసులో కూడా అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఇ వెంకటేశ్వరరావు , ఎంపీడిఓ నరేంద్ర దేవ్, టిడిపి బిజెపి, జనసేన నాయకులు అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జాన్ డేవిడ్ సేవలు ఆదర్శనీయం....



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 17**

కులాలకు , మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన డాక్టర్ జాన్ డేవిడ్ ఆదర్శనీయుడని ఏ ఎం జి సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి , ఫార్ కార్నర్స్ డైరెక్టర్ జెస్సీఎస్ బర్నాబాసులు అన్నారు. చిలకలూరిపేట పట్టణంలోని ఏఎంజి, ఫార్ కార్నర్స్, వేద సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ డేవిడ్ జయంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో పాటు ఆయా సంస్థల కు చెందిన ఉద్యోగులు, విద్యార్థులు ఉదయం ఆయన సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని రిజిస్టర్ కార్యాలయం వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . గుండయ్య తోటలోని నిరీక్షణ ప్రార్థన మందిరం, ఏ ఎం జి ప్రాంగణాల్లో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద వర్గాల కు చెందిన పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలన్న లక్ష్యంతో విద్యాసంస్థలను డాక్టర్ జాన్ డేవిడ్ స్థాపించి వేలాదిమందికి ఉచిత విద్య అందించారన్నారు . చిలకలూరిపేట వాసుల దాహార్తిని తీర్చేందుకు భూరి విరాళాన్ని అందించిన మహోన్నత వ్యక్తి డేవిడ్ అన్నారు కుష్టు , క్షయ తదితర వ్యాధిగ్రస్తుల అభ్యున్నతికి ఆయన చేసే కృషి మరువలేదని అన్నారు . ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బోర్డు సభ్యులు డాక్టర్ జాన్ సులక్షన్, సాంబయ్య , మోజస్, పీటర్, ప్రసన్న, సత్యం బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకి పంటల పై అవగాహన తెలియజేస్తున్న నీరజ

### మండల వ్యవసాయ అధికారి నీరజ

**త్రిపురాంతకం పెన్ పవర్ అక్టోబర్ 17**





త్రిపురాంతకం మండలంలోని గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన ప్రస్తుతం సాగు చేస్తున్న రైతులు పంటలు నష్టం వాటిల్లకుండా మండల వ్యవసాయ అధికారి నీరజ రైతులకి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రస్తుతము వరి పంట పెరుగుదల దశలో వుంది .పంట ముంపుకు గురైతే నీటిని వీలైనంత త్వరగా బైటికి పంపాలి.ఎకరానికి 30 కిలోల యూరియా మరియు 10 కిలోల పొటాష్ పై పాటుగా వేయాలి.2 వరిలో పాము పొడ తెగులు ఎక్కువగా వచ్చే అవకాశం వుండి. దీని వలన ఆకులపై పాము పొడ ఆకరములో మచ్చలు ఏర్పడి మొక్కలు ఎండిపోతాయి. దీని నివారణకు ప్రొపికొనజోల్ 1 మీ లీ లేదా వాలిడమైసిన్ 2 మీ లీ లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.3 వరిలో అగ్గి తెగులు శోకటానికి ఎక్కువ ఆస్కారము వుంది . దీని నివారణకు ట్రైసైక్లజోల్ 0.6 గ్రా లేదా ఫ్యూజీ వన్ 2 మీ లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. 4 సుడిదోమ నివారణకు ఇతోపెనక్స్ 2 మీ లీ లేదా డైనోటెఫురాన్ 0.25 గ్రా ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.5 మొక్కజొన్న పెరుగుదల దశలో ఉంది ఈ సమయంలో పొలంలో ముంపు నీటి ని వీలైనంత త్వరగా బయటకు పంపాలి ఎకరానికి 25 కిలోల యూరియా మరియు 10 కిలోల పొటాష్ ఎరువులను పైపాటుగా వేయాలి

6. కాండం తొలిచే పురుగు మరియు ఆకు ఎండు తెగులు రావడానికి అవకాశముంది దీని నివారణకు 400 మిల్లీలీటర్లు ప్రొఫెనోపాస్ మరియు పైమెట్రోజన్ 200 మిల్లీలీటర్లు కలిపి చేను బాగా తడిసేటట్లు పిచికారీ చేయాలి వర్షాలు తగ్గిన 3-4 రోజుల తర్వాత గుంటకతో గానీ గొర్రు తో కానీ సేద్యం చేయాలి.

7.కంది లో ఎండు తెగులు రావడానికి అవకాశముంది దీని నివారణకు కార్బండిజమ్ ఒక గ్రాము ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

8. మిరప పంటలో ఉరక ఎత్తినట్లయితే వెంటనే తేరుకోవడానికి లీటరు నీటికి 10 గ్రాముల యూరియా మరియు 10 గ్రాముల పంచదార కలిపిన ద్రావణాన్ని వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి.9మిరప మొక్కలు వడ బడి తలలు వాల్చినట్లయితే లీటరు నీటికి ఐదు గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ కలిపిన ద్రావణం పిచికారి చేయాలి. 10 నేల అదునుకు వచ్చిన వెంటనే గొర్రు వేసి అంతర్కృషి చేసినట్లయితే త్వరగా ఆరుతుంది.11 మిరప పంట మొక్కలు తేరుకున్న తర్వాత స్థూల పోషకాల మిశ్రమాన్ని ఐదు గ్రాములు లీటర్ నీటికి మరియు సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని 2.5 గ్రాముల లీటరు నీటికి ఒకదాని తర్వాత ఒకటి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.12 మిరపలో వేరు కుళ్ళు ఆశించిన చేలలో కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రాములు లేదా కార్బన్డిజం 10 గ్రాములు లీటర్ నీటిలో కలిపి ఆ ద్రావణాన్ని మొక్కల ముదుళ్లలో పోయాలి.13 ప్రత్తి పంటలో ఈ వర్షాలకు కలుపు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఎకరానికి క్విజ్ఓలాఫాస్ ఇథైల్ 400 మిల్లీలీటర్లు మరియు పైరుతాయో బాక్సోడియం రెండు వందల మిల్లీలీటర్లు కలిపి పిచికారి చేయాలి. ప్రత్తిలో పూత మరియు గూడ రాలే అవకాశం ఉంది దీని నివారణకు బోరా క్స్ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి ఏడు రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

## దాతల చేయూతను సద్విని యోగంచేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

### చీరాల డివి జన్ ఉప విద్యాశాఖ అధికారి అబ్బరాజు శ్రీనివాసరావు





**వేటపాలెం, అక్టోబర్ 17, పెన్ పవర్**

దాతల చేయూతను సద్వినియోగంచేసుకుని, ఉన్న త స్థాయికి ఎదగాలని, చీరాల డివి జన్ ఉప విద్యాశాఖ అధి కారి అబ్బరాజు శ్రీనివాసరావు విద్యార్థులకు పిలుపు నిచ్చా రు.చీరాల నియోజకవర్గ పరిధి లోని, వేటపాలెం మండలం, అక్కాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రధానో పాధ్యాయులు భవనం బద్రిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో, గత సంవత్సరం 10వ తర గతి చదివి, మెరిట్ సాధించిన విద్యార్థులకు, గ్రామానికి చెంది న దాత చేబ్రోలు శేఖర బాబు చేయూతతో, నగదు, మెమెం టోలు ప్రధానం చేశారు. చీరాల డివిజన్ ఉప విద్యాశాఖ అధి కారి అబ్బరాజు శ్రీనివాసరావు ముఖ్యఅతిధిగా పాల్గొని, 470 మార్కులతో ప్రధమ స్థానం పొందిన పి.అనూరాధ కు రు.8వేలు, 466 మార్కులతో ద్వి తీయ స్థానం పొందిన జె.మహే ష్ కు రు. 6వేలు, 462 మార్కు లతో తృతీయ స్థానం పొందిన వి.మీనాక్షి కి రు. 5వేలు చొప్పు న ప్రోత్సాహక నగదు బహుమ తులను అందజేశారు.ఈ సంద ర్భంగా ఉప విద్యా శాఖాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ, దాతల సేవా నిరతిని అభినం దించారు. ప్రధానోపాధ్యాయు లు బద్రి రెడ్డి మాట్లాడుతూ, ప్ర భుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే, గ్రామాలలో మన బడి అనే ఫీలింగ్ ప్రతి ఒక్కరికి కలగాలని అన్నారు. దాత శేఖర్ బాబు మాట్లాడుతూ,35 ఏళ్ల క్రితం ఈ గ్రామ ప్రాథమిక పాఠశాల లో చదివానని, నాటి పాఠశాల, నేడు ఉన్నత పాఠశా లస్థాయికి అప్ గ్రేడ్ అయింద ని, గత సంవత్సరం డిసెంబర్ లో పాఠశాల కు వచ్చి, పిల్లల ను ఎంకరేజ్ చేసి వెళ్లానని, 10 తరగతి మొదటి ప్రయత్నంలో 36 మంది కి 31 మంది ఉత్తీ ర్ణులై, 86శాతం ఉత్తీర్ణత సాధిం చారని, రెండవ ప్రయత్నంలో మిగిలిన 5గురు కూడా ఉత్తీర్ణు లై, మొత్తం నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని, అందుకు ఉపాధ్యాయ బృందా న్ని, ప్రోత్సహించిన ప్రధానోపా ధ్యాయులను, అభినందించా రు.కార్యక్రమంలో దాత కుటుం బ సభ్యులు సుధీర్, కల్పన, స్కూల్ సిబ్బంది శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసరెడ్డి, అనూరాధ, అంజమ్మ, బాలసు బ్రమణ్యం,ఖమరున్నిసా బేగం, శివకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు పప్పు సెనగ విత్తనాల పర్మిట్లు జారీ

**బయోమెట్రిక్ ద్వారా రైతుల పేర్లు నమోదు.**

**విత్తనాలు సరిపడ నగదు కట్టించుకుని పర్మిట్లు జారీ.**

**విత్తనాలు సరఫరా కాగానే రైతులకు తెలియజేసి పంపిణీ.**

**రైతు సేవా కేంద్రం3 వ్యవసాయ శాఖ సహాయకులు శివరాం.**





**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 17**

రైతులకు పప్పు సెనగ విత్తనాలను పంపిణీ చేసేందుకు అవసరమైన పర్మిట్లను జారీ చేస్తున్నామని కొమరోలు రైతు సేవా కేంద్రం3 వ్యవసాయ సహాయకులు శివరాం తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ద్రోణి ప్రభావంతో వర్షాలు కురిసి పొలాలు పదునిక్కాయని, అందువల్ల రైతులు తమ పొలాల్లో పప్పు శనగ పంట సాగు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారని ఆయన చెప్పారు. రైతులకు అవసరమైన పప్పు శనగ విత్తనాలను పంపిణీ చేసేందుకు వారికి ముందస్తుగా పర్మిట్లు జారీ చేస్తున్నామని ఆయన చెప్పారు. రైతుల నుంచి నగదు పొంది బయోమెట్రిక్ ద్వారా వారి పేర్లను నమోదు చేసుకుని రసీదు ఇస్తున్నామని ఆయన చెప్పారు. కాక్ 2,రకం తెల్ల విత్తనాలు క్వింటాలు 9075 రూపాయలు, జేజి 11 రకం ఎర్ర విత్తనాలు క్వింటాలు 7050 రూపాయల ప్రకారం రైతులకు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన చెప్పారు. రైతు సేవ కేంద్రాలకు పప్పు శనగ విత్తనాలు సరఫరా కాగానే పర్మిట్లు పొందిన రైతులకు తెలియజేసి వారికి విత్తనాలను పంపిణీ చేస్తామని ఆయన చెప్పారు .తమ రైతు సేవా కేంద్రం పరిధిలో 280 మంది రైతులు ఉండగా ,వారిలో 20 మంది పప్పు సెనగ విత్తనాలకై నగదు చెల్లించి పర్మిట్లు పొందేందుకు ముందుకు వచ్చారని శివరాం చెప్పారు.

## ఈత సరదా ఒకరి మృతి

**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 17**

గుండ్లకమ్మ నదిలో ఈత కోసం దిగిన గంగిశెట్టి బ్రహ్మనాయుడు (31) అనే వ్యక్తి ప్రవాహంలో కొట్టుకుపోయారు.ఇటీవల కురిసిన వర్షాలకు నదిలోకి ప్రవాహం పెరిగింది.ఈ నేపథ్యంలో గురువారం తన స్నేహితులతో కలిసి మద్దిపాడు మండలం రాచవారిపాలెం గ్రామంలో ఈత కోసం బ్రహ్మనాయుడు నదిలోకి దిగారు.ఈ క్రమంలో అతడు ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు స్థానిక రెవెన్యూ అధికారులు తెలిపారు. గాలింపు చర్యలు చేపట్టామన్నారు. బ్రహ్మనాయుడుకు భార్య మౌనిక (26), కుమారుడు సిద్ధార్థ వర్మ (6) ఉన్నట్లు చెప్పారు. వర్షాల వల్ల నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు ఎవరూ ఈత కోసం నదిలోకి దిగవద్దని అధికారులు సూచించారు.

# పండగల వాల్మీకి జయంతి

**ఆదర్శ కావ్యం రామాయణం**

**వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నాం**

**ఎన్నికల్లో ఇచ్చిన హామీ బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం**

**మంత్రి . డా డోలా బాలవీరాంజనేయ స్వామి**







**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 17**

భారతదేశంలో పుట్టిన మహనీయుల్లో వాల్మీకి మహర్షి ఒకరని, ప్రతి ఒక్కరూ అనుసరించవలసిన ఆదర్శ కావ్యం రామాయణమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డా. డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు.గురువారం ఒంగోలు కలెక్టరేట్లో వాల్మీకి జయంతి కార్యక్రమంలో ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వాల్మీకి చిత్ర పటానికి పూలమాళలు వేసి నివాళి అర్పించారు.అనంతరం మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ. వాల్మీకి మహర్షి రామాయణంలో కుటుంబ బాంధవ్యాలు,పరిపాలన అంశాలు సమాజానికి తెలిపారన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామని బీసీల్లోని అన్ని కులాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 57 బీసీ కార్పోరేషన్లు పెట్టారే తప్ప కనీసం చైర్మన్లు కూర్చోవడానికి కుర్చీలు కూడా ఇవ్వలేదన్నారు..ఎస్సీ, ఎస్టీ, బీసీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని. అందుకునుగుణంగా నూతన పారిశ్రామిక విధానం తీసుకొచ్చామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టానికి శ్రీకారం చుట్టాం. బీసీలకు ఎన్డీయే ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు.జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు, భవనాలకు మరమ్మతులు చేయించేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సేవాకార్యక్రమాలు చేసే వారి కోసం స్వీకార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కలెక్టర్ కి అభినంధనలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తానని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు.

## నేకు నాంబాదు లో రాయితీ పై శనగ విత్తనాల పంపిణీ

### గిద్దలూరు ఏ డి ఏ బాలాజీ నాయక్

**బేస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 17:**

బేస్తవారిపేట మండలం లోని నేకునంబాద్ గ్రామం లో జరుగుతున్న రాయితీ శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని గిద్దలూరు ఏడీఏ బాలాజీ నాయక్ ,మండల వ్యవసాయ అధికారి జక్కం మెర్సీ గురువారం పరిశీలించారు.కార్యక్రమం లో మాట్లాడుతూ శనగ విత్తనాలు అవసరమైన రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రం లోని సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ,ఒక క్వింట శనగ పూర్తి ధర 9400/- గాను , 25% శాతం సబ్సిడీ తో 7050/- రూపాయలకే ఇస్తున్నామని , ఒక ఎకరాకు 40 కేజీ ల చొప్పున గరిష్టంగా 5 ఎకరాల వరకు తీసుకోవచ్చని తెలిపారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి మెర్సీ మాట్లాడుతూ బేస్తవారిపేట మండలానికి 561 క్వింటాలు కేటాయించడం జరిగింది. ఈరోజు వరకు 164 మంది రైతులకు గాని 231 క్వింటా రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది అని తెలిపారు. శనగ విత్తనాలు అవసరమైన రైతుల మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని




దుర్వినియోగపరచినట్లయితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సత్యనారాయణ మరియు రైతులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# అధికారులపై జగన్, వైకాపా బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

## గోపాళంవారిపాలెం, ఎండుగుంపాలెంలో పల్లె పండగలో పాల్గొన్న ప్రత్తిపాటి





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 17:**
ఎన్నికల్లో 151 నుంచి 11సీట్లకు పడేసిన చేసిన తప్పులు తెలుసుకోని జగన్, వైకాపా నాయకులు అధికారులపై బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు మాజీమంత్రి, తెలుగు దేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. త్వరలో ఎన్నికలంటూ కలల్లో విహరిస్తూ అదే బూచీతో దొంగదారుల్లో అధికారులను లొంగదీసుకోవాలని చూస్తున్నారని మండి పడ్డారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేట మండలం గోపాళంవారిపాలెం, నాదెండ్ల మండలం ఎండుగుంపాలెంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు భూమి పూజ చేశారు. గోపాళంవారిపాలెంలో కోటి రూపాయలతో 4 కిలోమీటర్ల మేర ఆర్అండ్‌బీ రహదారి, రూ.15 లక్షలతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకాలు



ఆవిష్కరించారు. ఎండుగుంపాలెంలో రహదారులు, డ్రైన్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. రూ.55 లక్షల వ్యయంతో ఎండుగుంపాలెం నుంచి అప్పాపురం వరకు డొంకరోడ్డు పునరుద్ధరణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మట్లాడిన ఆయన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రహదారుల నిర్మాణాలకు నిధులు విడుదల చేసిందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనులన్నీ సత్వరమే పూర్తిచేస్తామని చెప్పారు. ఇదేసమయంలో విపక్ష నాయకు డు జగన్ రెడ్డి కొద్దిరోజులుగా కూటమి ప్రభుత్వం చేస్తున్న విమర్శలు, త్వరలో ఎన్నికలు, మళ్లీ గెలుస్తామంటూ చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మళ్లీ గెలిచేది కూటమి ప్రభుత్వం మాత్రమే అన్నారు. ముఖ్యమంత్రిగా అయిదేళ్లలో జగన్ రాష్ట్రానికి చేసిన నష్టం, గాయాలు, వాటిని సరిదిద్దడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాల ను ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

## నిరుద్యోగ, యువత కోసం 19న మెగా జాబ్ మేళా : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 17**
నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగులు, యువత కోసం ఈ నెల 19వ తేదీన మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రకటించారు మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. చిలకలూరిపేట ప్రత్తిపాటి గార్డెన్స్‌లో అక్టోబరు 19న ఉదయం 9 గంటలకు మెగా ఉద్యోగ మేళాను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకట న విడుదల చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి నిరుద్యోగ యువతీయువకులు, 2016-2024 మధ్య ఉత్తీర్ణులైన వారందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉద్యోగం కావాలని అడుగుతున్న యువకుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని, అందుకనే వారికోసం ఈ ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న పదో తరగతి ఉత్తీర్ణులైనా, ఫెయిలైనా, ఐటీఐ డిప్లొమా గానీ ఇంటర్ పూర్తయిన వారితో పాటు డిగ్రీ బీటెక్, ఎంటెక్, పీజీలు, ఫార్మా చదివిన వారంతా ఈ ఉద్యోగ మేళాకు హాజరుకావచ్చని తెలిపారు. ఈ ఉద్యోగ మేళాను అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 30కి పైగా కంపెనీలు 1000కి ఆఫర్లతో ఈ జాబ్‌మేళాకు హాజరవుతున్నాయని తెలిపారు.

## నూతన పంచాయితీ ఈవో జీవి అరవిందను మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుపాటి



**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 17**
పట్టణంలోని పంచాయతీ కార్యాలయం నందు గురువారం నూతన ఈవో జీవి అరవింద ను మర్యాదపూర్వకంగా కలిసినా టిడిపి యువ నాయకులు ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘ అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్. అనంతరం ఆకుపాటి వెంకటేష్ పంచాయితీ ఈవో జీవి అరవింద్ ఘనంగా దుశ్శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నీరు కట్టు నాయబ్ రసూల్, ఆవుల నారాయణ, ఇండ్ల నరసింహారావు,పుప్పాల రామ్మూర్తి, షేక్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పక్షపాతి కూటమి ప్రభుత్వం...

### కూటమి ప్రభుత్వంలోనే బీసీలకు స్వర్ణయుగం...
### బీసీలకు రక్షణ చట్టం అమలు దిశగా చర్యలు
### జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 17**
ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడుతోందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ రాష్ట్రంలోని వెనుకబడినవర్గాల వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమల్లో భాగంగా రాష్ట్రంలోని బీసీలకు పలు కార్యక్రమాలు ఏర్పాటయ్యాయని వెల్లడించారు. ఇందులో భాగంగానే ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్‌లో భాగంగా వెనుకబడిన తరగతుల వారికి భరోసా కల్పిస్తూ ఇచ్చిన బీసీ రక్షణ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందన్నారు. బీసీలపై దూషణలు, దాడులు, వేధింపులు, ఇతర అఘాయిత్యాలకు పాల్పడితే 6 నెలల నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా విధించనున్నారని వెల్లడించారు. . రెండోసారి/తదుపరిసారి నేరానికి పాల్పడితే కనీసం రెండేళ్ల జైలుశిక్ష, జరిమానా విధిస్తారని,. ఈ శిక్షను పదేళ్ల వరకు పొడిగించొచ్చు వివరించారు.

**కూటమి ప్రభుత్వంలో బీసీలకు స్వర్ణయుగం..**
వైసీపీ అటకెక్కించి కక్షతో రద్దు చే సిన అనేక కీలక సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేస్తామని చెప్పి బీసీల్లో కూటమి ప్రభుత్వం ధైర్యం నింపిందని, ఎన్నికల హామీలో భాగంగా మళ్లీ మునుపటి స్వ ర్ణయుగాన్ని తెస్తామని చాటిందని బాలాజి గుర్తు చేశారు. ఆదర ణ, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం, కుల గుణన, స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టుల్లో రిజర్వేషన్లు, బీసీ భవనాల నిర్మాణం ఇలా అనేకకీలక అంశాలపై తన అజెండా ప్రకటించిందని వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రంలోని వెనుకబడినవర్గాల వారికి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమల్లో భాగంగా రాష్ట్రంలోని బీసీలకు చట్టసభలో సమానమైన ప్రాతినిధ్యాన్ని కల్పించాలనే లక్ష్యంతో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే ప్రతిపాదనకు గతంలోనే రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందని గుర్తు చేశారు. . ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలో బీసీల రక్షణకు చట్టం చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని వెల్లడించారు. బీసీ డిక్లరేషన్ లోనూ మంత్రి నారా లోకేష్ కూడా హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. రక్షణ చట్టం అమలైతే బీసీలకు ఎస్సీ,ఎస్టీ చట్టం తరహాలో న్యాయం జరిగే అవకాశం ఉంటుందన్నారు. దీని వల్ల సామాజికంగా బీసీలకు రక్షణ లభిస్తుందన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పటిష్ట చర్యలు పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు

### మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం..
### మైనర్ బాల బాలికలు వాహనాలు -నడిపితే కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 17**
ప్రజలు రోడ్డు ప్రమాదల బారిన పడకుండా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు అన్నారు. గురువారం నాడు చిలకలూరిపేట నియోజక వర్గంలో పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు , డి ఎస్ పి నాగేశ్వరరావు,అర్బన్ రూరల్ సీఐ లు రమేష్ బాబు, సుబ్బా నాయడు లతో కలసి తరుచూ ప్రమాదాలు సంభవించే ప్రాంతాలైనా పట్టణంలోని ఏ ఏం జి చెక్ పోస్టు,ఆర్టీసీ బస్టాండ్,అడ్డరోడ్డు,కొండ్రుపాడు , నరసరావుపేట సెంటర్, పసుమర్రు, కావూరు లింగంగుంట్ల బొప్పిడీ, సమీపంలో తరుచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్న ప్రాంతాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెబుతూనే వాహన దార్లు, డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలు నడపాలని వారితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేయ వలసిందిగా ఎస్పి సీఐ లను ఆదేశించారు,మద్యం తాగి నిర్లక్ష్యం గా వాహనాలు నడిపే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,అదేవిధంగా పట్టణ శివారు పరిధిలో అతి వేగంగా వాహనాలు నడపకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు, మైనర్ బాల బాలికలు వాహనాలు నడిపితే కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచనలు చేశారు ,మైనర్ బాలలు విద్యార్థులు రాత్రి సమయాల్లో అనవసరంగా బైకులు మీద తిరగ కుండా పటిష్ట చర్యలు తీసుకోవలని పలు సూచనలను ఎస్పీ కంచి శ్రీనివాసరావు అర్బన్ రూరల్ సీఐ లకు చేశారు,ఈ కార్యక్రమంలో ఎస్ బి సిఐ బండారు సురేష్ బాబు అర్బన్ ,రూరల్ ఎస్ ఐ లు తదితర పోలీసు సిబ్బంది ఉన్నారు.



## సమస్యలపై కమిషనర్ కు వినతి పత్రం అందజేస్తున్న తోట రాజ రమేష్



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 17 :**
పట్టణ మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబును కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజ రమేష్. గురువారం పురుషోత్తపట్నం 31 వ వార్డులోని పలు సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కలిసి వినతి పత్రం అందజేసిన తోటరాజ రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైపాస్ రోడ్డులో గల స్మశాన వాటిక అధ్వాన పరిస్థితిలో ఉన్నదని వెంటనే ఈ స్మశాన వాటికలో జంగిల్ క్లియరెన్స్ చేయవలసిందిగా, పిండ ప్రధాన కార్యక్రమాలు జరుపు కొనుటకు ఒక షెడ్డును, నీటి కొరకు బోరింగ్ ను, స్మశాన వాటిక కు వెళ్ళు దారిని బాగు చేసి సిమెంట్ రోడ్డు నిర్మించ వలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తమ పట్టణ గ్రామ ప్రజలు, జనసేన పార్టీ , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేట మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 17**
అందరికీ జ్ఞానాన్ని ప్రసాదించే రామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకి జయంతి నీ పురస్కరించుకొని గురువారం నాడు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి చిత్ర పటానికి మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫానీ,కమిషనర్ పతి శ్రీహరి బాబు, మున్సిపల్ డి ఈ అబ్దుల్ రహీం, పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు లు మాట్లాడుతూ మహర్షి వాల్మీకి ల రామాయణాన్ని రచించి, ఆది కవిగా పేరు ప్రఖ్యాతలు గావించరని , వాల్మీకి మహర్షి జయంతిని కార్తీకమాసంలో పౌర్ణమి నాడు ఆనవాయితీగా జరుపుకుంటున్నాం. సంస్కృత సాహిత్యంలో అతను మొదటి పురాణ గాథను రచించారు కాబట్టి ఆయనకు ఆదికవి అనే బిరుదు ఉంది. వాల్మీకి రచించిన రామాయణానికి మతపరమైన ప్రాముఖ్యత మాత్రమే కాదు, జీవితంలో నైతిక, ఆధ్యాత్మిక విలువలు నేర్పే.. జీవిత పాఠంగానూ గుర్తింపు ఉంది. అలాంటి గొప్ప గ్రంథాన్ని అందించిన వాల్మీకి మహర్షికి నివాళులు అర్పిస్తూ.. ఆయన జయంతి అయిన నేడు దేశ వ్యాప్తంగా పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారనీ. అలాంటి గొప్ప మహర్షికి నివాళులు అరిపించటం మన భవిష్యత్ తరాలకు మార్గ దర్శకం అవుతుందని అభిప్రాయ పడ్డారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నగినా సుల్తానా బేగం, ఇంజనీరింగ్ ఏ ఈ జ్యోతి,రెవిన్యూ అధికారులు ఖాదర్ ,గాయత్రి,సుధ,పెద్దబ్బాయి,ఎకౌంట్ సెక్షన్ అధికారులు అవినాష్,ఆంజనేయులు, టౌన్ ప్లానింగ్ సుపర్ వైజర్ సుజాత, టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ బండారు పల్లి రాజేష్ ,శానటరీ ఇనస్పెక్టర్ రమణ రావు, శానటరీ మెస్త్రులు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## చరిత్ర ఉన్నంత కాలం నిత్యస్మరణీయులు వాల్మీకి మహర్షి: ప్రత్తిపాటి

### చిలకలూరిపేట తెదేపా కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 17:**
మానవ చరిత్ర ఉన్నంతకాలం మరిచిపోలేని నిత్య స్మరణీయులు వాల్మీకి మహర్షి అని కొనియా డారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. శ్రీమద్ వాల్మీకి రామాయణ మహాకావ్యం రూపంలో ఇంటింటా ఆయనను స్మరించుకుంటునే ఉంటారని తెలిపారు. గురువారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నివాళులర్పించారు. చిలకలూరిపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వాల్మీకి జయంతి నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మనం ఎక్కడ పుట్టాం, ఎలా పెరిగా అన్నదానికంటే, ఎలా ఉండాలని, ఎలా జీవి తాన్ని సాగించాలని అనుకుంటామో, అది సాధిస్తే ఎలా చిరస్థాయిగ నిలిచిపోతామో వాల్మీకి జీవితం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరు జీవితలక్ష్యాలు ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. స్వగుణ ధర్మంతో బోయవాడిగా పుట్టి మహర్షిగా రూపాంతరం చెందడమే కాకుండా ఆదికవిగా గౌరవించబడ్డారని వివరించారు. రామాయణాన్ని మహాకావ్యంగా మలిచి భారతదేశ కుటుంబ వ్యవస్థ విధానాన్ని మహాగ్రంథంగా ఆవిష్కరించిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి అని కొనియాడారు. అన్నదమ్ముల వాత్సల్యం, ప్రేమ, పితృవాక్కు పరిపాలకునిగా శ్రీరాముని చరిత్ర భారతదేశానికే కాక ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. దీనిని భావితరాలకు తెలియజేసే ఉద్దేశంతో వాల్మీకి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతుందన్నారు.

## ప్రజా ప్రతినిధులు వస్తుంటారు.. వెళుతుంటారు

- సజ్జల రామకృష్ణారెడ్డి, వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని తక్షణమే అరెస్టు చేయాలి
- అధికారులు మాత్రం పూర్తి స్థాయిలో సర్వీస్ లో కొనసాగుతారు
- అందుకే అధికారులు బాధ్యతతో వ్యవహరిం చాలి
- చంద్రబాబు నాయుడు పై ఆధారాలు లేకుండా స్కిల్ డెవలప్మెంట్ కేసు నమోదు చేశారు
- చంద్రబాబు జైలుకు వెళ్లడంతో కొందరు ప్రాణాలు కోల్పోయారు
- ఆ ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు దిక్కెవరు?
- బాధిత కుటుంబాలకు వారే కోటి రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్
- బాధ్యతా రహితంగా వ్యవహరించిన అధికారుల నుంచి కూడా పరిహారం వసూలు చేయాలి
- అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించేందుకు స్కిల్ డెవలప్మెంట్ వ్యవహారం ఒక కేస్ స్టడీ కావాలి
- వీరు పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి తెలుగు శక్తి డిమాండ్
- ఎడిషనల్ ఎస్పి జి.ప్రేమ్ కాజల్ విశాఖ సిఐడి కార్యాలయంలో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఫిర్యాదు







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం అక్టోబర్ 17 :** విశాఖపట్నం ప్రజా ప్రతినిధులు వస్తుంటారు.. వెళుతుంటారని కానీ అధికారులు మాత్రం పూర్తికాలం సర్వీసులో కొనసాగుతుంటారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. అందుకే అధికారులు అత్యంత బాధ్యతాయు తంగా.. ప్రజా ప్రతినిధుల ఒత్తిళ్లకు తలవంచకుం డా పనిచేయాల్సి ఉందన్నారు. అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై ఆధారాలు లేకుండా కేసు నమోదు చేయడం.. ఈ క్రమంలోనే ఆయన అరెస్టు కావడం.. తమ అభిమాన నాయకుడు కష్టాలలో ఉన్నారని ఆందోళనతో కొందరు అభిమానులు ప్రాణాలు కోల్పోవడం.. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడం తదితర అంశాలపై బి.వి.రామ్ విశాఖ కేంద్ర కారాగారం సమీపం లోని పైనాపిల్ కాలనీలో ఉన్న సిఐడి కార్యాల యంలో ఎడిషనల్ ఎస్పి జి.ప్రేమ్ కాజల్ గురు వారం ఉదయం ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..14 సంవ త్సరాల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగిన నారా చంద్రబాబు నాయుడు పై గత ఏడాది సిఐడి అధికారులు స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ జరిగిందని కేసు నమోదు చేశారన్నారు. అయితే ఈ కేసులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ చంద్రబా బుకు క్లీన్ చిట్ లభించిందని.. ఆయన కోసం తమకు ఆందోళన లేదన్నారు. అయినప్పటికీ చంద్రబాబు నాయుడు కోసం ఆందోళన చెంది ప్రాణాలు కోల్పోయిన ఆయన అభిమానుల కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో 'సకల శాఖల' మంత్రిగా వ్యవహ రించిన సజ్జల రామకృష్ణారెడ్డి, అప్పటి ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రోత్బలంతోనే ఫిర్యాదు నమోదు కావడం.. ఆ ఫిర్యాదును ఆధారంగా చేసుకుని చంద్రబాబు నాయుడు ను సిఐడి అధికారులు అరెస్టు చేయడం ఎంతవర కు సమంజసం అన్నారు. కనీసం ఆధారాలు కూడా లేకుండా 53 రోజుల పాటు అక్రమంగా జైలులో నిర్బంధించడం ఎంత మాత్రం సరి కాదన్నారు. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ చంద్రబాబు నాయుడుకి క్లీన్ చిట్ ఇవ్వడంతో.. ఆయనకు కేసు నుంచి విముక్తి లభించింది అన్నారు. అయితే ఆయన అభిమానులు పోగొట్టుకున్న ప్రాణాలను తిరిగి ఇవ్వగలరా? అని బి.వి.రామ్ సిఐడి ని ప్రశ్నించారు. అందుకే బాధ్యతా రహితంగా వ్యవహరించిన అప్పటి సిఐడి అధికారులను, తప్పుడు కేసులు పెట్టిన వ్యక్తులను, అందుకు ప్రోత్సహించిన అప్పటి సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణా రెడ్డి, వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు సజ్జల రామకృష్ణారెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డి ద్వారా కోటి రూపాయలు చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐడి అధికారుల నుంచి కూడా బాధిత కుటుంబాలకు పరిహారం అందించాల న్నారు. అప్పుడే అధికారులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని.. విధులు నిర్వహిస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తప్పుడు కేసులు నమోదు కాకుండా ఉండేందుకు.. అనేక మంది ప్రాణాలను రక్షించేందుకు స్కిల్ డెవలప్మెంట్ కేసు ఒక ఉదాహరణగా బి.వి రామ్ పేర్కొన్నా రు. వీరు పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి తెలుగు శక్తి డిమాండ్ చేశారు.ఎడిషనల్ ఎస్పి జి.ప్రేమ్ కాజల్ కలిసిన వారిలో బొడ్డేపూడి దొరబాబు, డాక్టర్ పప్పుర్ నికుంజ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి మోనటరింగ్ టీం సర్వే

కొయ్యూరు,బూదరాళ్ల, మర్రివాడ సచివాలయాల్లో సమావేశాలు



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 17:** కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు కాబడుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల తీరుతెన్నులను అధ్యయనం చేసేందుకు గురువారం మండలంలో జాతీయస్థాయి మోనటరింగ్ టీం సభ్యులు ప్రత్యేక సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగా టీం లీడర్ సుధాకర్ నేతృత్వంలో ఏపీడి శ్రీనివాసరావు, చింతపల్లి ఏపీడి లోకేష్ మండలంలోని వెలుగు, ఎన్ఆర్ఇజిఎస్ అధికారులు సిబ్బందితో కలిసి కొయ్యూరు, మర్రివాడ, బూదరాళ్ల గ్రామ సచివాలయాల్లో డ్వాక్రా మహిళలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు సచివాలయాల్లో వేరువేరుగా నిర్వహించిన సమావేశాల్లో టీం లీడర్ సుధాకర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఎన్ఆర్ఈజీఎస్, వెలుగు, వాటర్ షెడ్ ద్వారా అమలయ్యే వివిధ పథకాలను సద్వినియోగ పర్చుకోవాలన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలను అధికారులకు దృష్టికి తీసుకువచ్చేందుకు గ్రామ సభలను వేదికలుగా చేసుకోవాలని కోరారు. వెలుగు ద్వారా అందుతున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగపరుచుకుని డ్వాక్రా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆయన కోరారు. అలాగే సచివాలయాల సిబ్బందితో ప్రత్యేక సమావేశమైన టీఎస్ సభ్యులు, ఈ పథకాల అమలుకు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవోలు శ్రీనివాస్, రాజు, వెలుగు ఏపిఎం గాంధీ, అలాగే ఎన్ఆర్ఈజీఎస్, వెలుగు, వాటర్ షెడ్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఉపాధి కూలీలు, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

తూతూమంత్రంగా అధికారుల నిర్వహణ -జిల్లా కలెక్టర్ ఆదేశాలు భేఖాతార్

అధికార ప్రతిపక్షాల కార్యాలయాల్లో కనిపించని జయంతి







**పలమనేరు అక్టోబరు 17,(పెన్ పవర్)**

అది కవి, భారతీయులు అత్యంత పవిత్రంగా భావించే రామాయణ మహాకావ్య రచయిత శ్రీవాల్మీకిమహర్షి జయంతి వేడుకలను నియోజకవర్గము లోని అన్ని మండలాల్లోని పలు గ్రామాల్లో వాల్మీకి బోయకులస్తులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రాష్ట్రనాయకులు,సీనియర్ న్యాయవాది ఎల్.భాస్కర్ ఆధ్వర్యంలో పలుగ్రామాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గంగవరం మండలంలోని మామడుగు పంచాయతీ చెన్నారెడ్డి పల్లెలో ఆయన వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు.అలాగే పత్తికొండ,బేలుపల్లె పంచాయతీ కేంద్రాల్లోని వాల్మీకిమహర్షి ఆలయంలో కూడా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు 23వేల శ్లోకాలతో రామయాణాన్ని రచించిన ఆదికవి వాల్మీకిమహర్షి మాత్రమే అని కొనియాడారు.వాల్మీకి మహర్షి బోయకులంలో జన్మించి తనతపస్సు వలన ఋషిగా మారారని,ప్రతి ఆశ్వయుజ పౌర్ణమికి వాల్మీకి జయంతిని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఆయనచరిత్రను గమనిస్తే ముందుగా వాల్మీకి ప్రచేత ఋషికి జన్మించారని, ప్రచేతనుడు తన కుమారుడికి రత్నాకర అని పేరు పెట్టారన్నారు. రత్నాకరుడు చిన్న వయసులో ఆడుకోవడానికి అడవికి వెళ్ళి తప్పిపోయి వేటగాడికి దొరికి,అనంతరం వేటగాని వృత్తినే ఎంచుకుని, దారిదోపిడీకి పాల్పడేవారన్నారు.ఈనేపథ్యంలో నారదమహాముని రత్నాకరునికి జ్ఞానబోధ చేసి "మరా,మరా" అని జపం చేయమని బోధించడం జరిగిందన్నారు.అలా జపం చేస్తూ కొన్నివందల సంవత్సరాలు గడిచిన తరువాత తన శరీరం అంతా పుట్టట్ నిర్మించబడుతుందని, దీనితో రత్నాకరుని పేరు వాల్మీకిగా మారిందన్నారు. వాల్మీకికి శ్రీరామునిపై అపారమైన భక్తి ఉందని,ఈ భక్తి మార్గమే రామాయణ మాహాకావ్య రచనకు ఆజ్యం పోసిందన్నారు. సుమారు 23వేల శ్లోకాలతో 7 ఖాండాలతో రమ్యాతి రమ్యంగా రామాయణాన్ని రచించారన్నారు. ఆయన కులస్తులు అయిన మనమంతా ప్రతి సంవత్సరం ఇలా ఆయన జయంతిని జరుపుతున్నామన్నారు.ఇందులో ముఖ్యంగా మనం అర్థము చేసుకోవాల్సిన పరమార్థం ఏమిటంటే ప్రాణాలు తీసే వేటగాడు కూడా ఆ శ్రీరామచంద్రమూర్తి నామస్మరణతో గొప్ప మహర్షి కాగలడని,అలాగే యావత్ప్రపంచం ఈరోజు రామాయణ కావ్యాన్ని అనుసరించడం మన కెంతో గర్వకారణం అని చెప్పవచ్చు.వాల్మీకి జయంతి కార్యక్రమాలు నియోజకవర్గ పరిధిలోని గంగవరం, బైరెడ్డిపల్లె,పెద్దపంజాని, వి.కోట మండలాలలోని పలు గ్రామాల్లో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు బోయ కులస్తులు,నాయకులు పాల్గొన్నారు.

**తూతూమంత్రంగా అధికారులు వాల్మీకి జయంతి నిర్వహణ**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీవాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్ణయించి, అధికారికంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహించాలని ప్రత్యేక జి.ఓ కూడా చేసింది.ఈ మేరకు రెండురోజుల క్రితమే చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కానీ ఈ కార్యక్రమం తూతూమంత్రంగా ఒకటి రెండు ప్రభుత్వం కార్యాలయాల్లో తప్ప ఇంకెక్కడా నిర్వహించినట్లు సమాచారం లేదు.

**జిల్లా కలెక్టర్ ఆదేశాలు భేఖాతార్**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహించి జి.ఓ ఇవ్వడం,ఆ జి.ఓను సంబంధిత కలెక్టర్ల ద్వారా వాల్మీకి మహర్షి జయంతిని ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో నిర్వహించాలని,అలాగే స్థానిక రాజకీయ పార్టీల నాయకులను కూడా భాగస్వామ్యం చేసి ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. అందుకు అయ్యే ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుంది. కానీ అన్నీ ఉన్నా జయంతి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించక పోవడం పై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాక్షాత్తు కలెక్టర్ ఆదేశాలు భేఖాతార్ చేస్తున్నారని,ఇలా చేయడం ఇప్పుడు మాత్రమే కొత్తకాదు ప్రతి సంవత్సరం ఇలాగే జరుగుతోంది.

**ఎమ్మెల్యే,ప్రతిపక్ష నాయకుల కార్యాలయాలలో జయంతి నిర్వహణ ఎక్కడ...:** సార్వత్రిక ఎన్నికలకు ముందు వాల్మీకి కులస్తులకు మేమెంతో చేశామని చెప్పే అధికార,ప్రతి పక్ష నాయకుల కార్యాలయాల్లో జయంతి నిర్వహించక పోవడం వాల్మీకుల పట్ల అపార్టీల చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతుందని పలువురు వాల్మీకి కులస్తులు ఆరోపించారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి... ఎమ్మెల్యే ఉగ్ర

తహసీల్దార్ కార్యాలయం పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

సచివాలయంలోకి మార్చాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ



**పీసీపల్లి పెన్ పవర్ అక్టోబర్ 17**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు అభివృద్ధి చేయడానికే పల్లె పండుగ ప్రగతికి అండగా పంచాయితీ వారోత్సవాలు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని , గాంధీజీ కలగన్న గ్రామ స్వరాజ్యం సాధించడం కోసమే పల్లె పండగ నిర్వహిస్తున్నట్లు కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నేరేడుపల్లి , మురుగమ్మి పంచాయతీలోని జంగాలపల్లి పిపిపల్లి గ్రామపంచాయతీలలో సిసిరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నివాసం ఉంటున్న కుంటుంబాలకు ఏడాదిలో కనీసం వంద రోజులు వేతన ఉపాధి మెరుగైన జీవనోపాధి కల్పన చేశామని చెప్పారు. పల్లె పండగ పంచాయతీ వారోత్సవాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘ నిధులను విడుదల చేసిందని తెలిపారు. గత వైసిపి పాలనలో ఐదేళ్లపాటు గ్రామీణ ప్రాంతాలు కనీస మౌలిక సదుపాయాలుకు నోచుకోక అధ్వాన పరిస్థితికి చేరుకున్నాయని విమర్శించారు. గ్రామాల్లో తాగునీరు విద్యుత్ రహదారులు వంటి కనీస మౌలిక సదుపాయాలకూ నోచుకోకపోవడంతో ప్రజలు దుర్భర పరిస్థితులు ఎదుర్కొన్నాయని చెప్పారు. పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లె పండగపేరుతో కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. పీసీపల్లి మండలానికి సంబంధించి నేరేడుపల్లి పంచాయతీలో రూ 20 లక్షలు మరియు మురుగమ్మి పంచాయతీ పరిధిలోని జంగాలపల్లిలో రూ 15 లక్షలు పీసీపల్లి పంచాయతీలో రూ 1.90 కోట్లతో సిమెంటు రోడ్లు కాలువలు ఇతర పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు వివరించారు.

**తహసిల్దార్ కార్యాలయం పరిశీలన**

పీసీపల్లి తహసిల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో ఓ మోస్తారు వర్షం కురిసినా కార్యాలయం మొత్తం కారుతుండడంతో గురువారం స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కార్యాలయాన్ని పరిశీలించారు . కార్యాలయం పరిస్థితి చూసిన ఆయన తక్షణమే కార్యాలయాన్ని పీసీపల్లి సచివాలయంలోకి మార్చాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# జన దేవుడు డాక్టర్ జాన్ డేవిడ్...

## చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ

67

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 17**

దేశంలోనే అత్యుత్తమ సేవా కేంద్రంగా మార్చిన జన దేవుడు డాక్టర్ జాన్ డేవిడ్ గారని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ అన్నారు. డాక్టర్ జాన్ డేవిడ్ 94వ జయంతి సందర్భంగా చిలకలూరిపేట పట్టణంలోని రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా గల జాన్ డేవిడ్ గారి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా జయంతి జేజేలు పలికారు. సమాజానికి దూరంగా విసిరివేయబడ్డ కుష్టు వ్యాధిగ్రస్తుల కోసం కోస్తా జిల్లాలలో మొట్టమొదటగా మన చిలకలూరిపేట ప్రాంతంలోని చెంగిస్ ఖాన్ పేటలో వైద్యశాల నిర్మించి వారిని అక్కున చేర్చుకొని ఆదరించి వైద్య సేవలు అందించిన మహోన్నత మానవ వాది జాన్ డేవిడ్ ఆని అన్నారు. అన్నదానం వస్త్ర దానం భూదానం, స్వర్ణ దానం, రక్తదానం చేసిన వారు ఎందరో భరత భూమిలో ఉన్నారని కానీ తన ఇంటి పేరును అనాధ పిల్లలకు దానం చేసిన ఏకైక దాన కర్ణుడు జాన్ డేవిడ్ గారని వేనోళ్ళ కొనియాడారు. మానవులకే కాదు నోరులేని జంతువుల మేలు కోరి కూడా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన జీవ కారుణ్యమూర్తి జాన్ డేవిడ్ అయ్యగారని అన్నారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చడం కోసం దివంగత మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు సోమేపల్లి సాంబయ్య తో కలిసి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి జర్మనీ దేశస్తులైన హెచ్ హెచ్ డైక్ మెన్ ద్వారా కోట్లాది రూపాయలు ప్రజా విరాళం చెల్లించి ప్రజల దాహార్తి తీర్చిన అపర భగీరథుడు జాన్ డేవిడ్ ఆని అన్నారు. చిలకలూరిపేట కీర్తి రాష్ట్రంలోనే కాదు భారతదేశపు టంచులకు తాకించిన అత్యుత్తమ సేవా మూర్తి జాన్ డేవిడ్ అన్నారు జాన్ డేవిడ్ యొక్క



ఆదర్శవంతమైన జీవన విధానాన్ని మార్గదర్శకంగా చేసుకొని వారి వారసులు సైతం చిలకలూరిపేట ప్రాంత మేలు కోసం, పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అనిర్వచనీయమైన కృషి చేయడాన్ని ప్రతి ఒక్కరూ అభినందించవలసిన అవసరం ఉందని రాధాకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నస్రుద్దీన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కాటూరి కోటేశ్వరరావు ఎడ్లపాడు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లెపు సుబ్బారావు చిలకలూరిపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ భారత జాతీయ విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షుడు షేక్ బాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల వెంకటరత్నం దాసరి శ్యాం బాబు,యంవిశ్వేశ్వరరావు మంగళగిరి శ్రీనివాసరావు పల్లె పోగు రాజు, జి.శ్రీనివాస రావు, దండా శ్రీరామ మూర్తి, నాగండ్ల భరత్ కుమార్ షేక్ ఫక్రుద్దీన్ ఇంటూరి భవాని వెంకటేష్, కోవూరు రాజా, యస్. అంతర్వేది, షేక్ సుబాని పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.